www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

గజల్ శ్రీనివాస్‌కు అంతర్జాతీయ పురస్కారాల గౌరవం



5 లో..

పినపాక మండలలో కరెంట్ కోతతో ఎండుతున్న వరి చేలు అన్నదాత గుండెల్లో గుబులు



4 లో..

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 249, శుక్రవారం 9-10-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?

ఓటర్ల జాబితాపై కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి

- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్త పోరాటమని వ్యాఖ్య
- ఓటు హక్కుపై ప్రజల్లో ఉన్న సందేహాలకు సమాధానం చెప్పాలని డిమాండ్



న్యూఢిల్లీ, అక్టోబర్ 8 :

ఓటర్ల జాబితాలో కోట్ల సంఖ్యలో ఓట్లు తగ్గిపోయాయంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, దేశంలో జరుగుతున్న నిరసనలు కేవలం కాంగ్రెస్ పార్టీ లేదా రాజకీయ కూటములకు సంబంధించినవి కాదని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని,

మిగతా 2 లో..



కొత్త జిల్లాల దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- అక్టోబర్ 10, 11న రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం
- అధికార వికేంద్రీకరణతో తెలంగాణలో మార్పులు వచ్చాయని వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 8 :

తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అక్టోబర్ 10, 11 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా దశాబ్ది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ నాయకులు, శ్రేణులకు పిలుపునిచ్చారు. కొత్త జిల్లాల ఏర్పాటు తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఒక చారిత్రక ఘట్టమని, అధికార వికేంద్రీకరణ ద్వారా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసిన నిర్ణయంగా నిలిచిందని

మిగతా 8 లో..

కాలువకు నీరు వదిలిన రైతులపై కేసులు



- సాగునీరు కోసం జూరాల వద్ద ఆందోళన
- 14 మంది రైతులపై పోలీసు చర్య
- ధర్నా చేసిన నాయకులపైనా కేసుల నమోదు

వనపర్తి, అక్టోబర్ 8 : సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్న ఆవేదనతో జూరాల ప్రాజెక్టు కాలువకు స్వయంగా నీటిని విడుదల చేసిన 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వనపర్తి జిల్లా అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వ్యవసాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సాగునీటి

మిగతా 2 లో..

నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి బండారం బట్టబయలు

- బేగంపేట్ పరేడ్ గ్రౌండ్‌లో యువకుడు పట్టివేత
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు



హైదరాబాద్, అక్టోబర్ 8 :

బేగంపేట్ పరేడ్ గ్రౌండ్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా సంచరిస్తున్న ఓ యువకుడిని మిలిటరీ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన నగరంలో సంచలనం సృష్టించింది. ఫ్లైయింగ్ ఆఫీసర్ దుస్తులు ధరించి పరేడ్ గ్రౌండ్‌లోకి ప్రవేశించిన యువకుడు

మిగతా 2 లో..

డీప్‌ఫేక్ చిత్రంపై సజ్జనార్ ఆగ్రహం

ఫొటో మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం.. జూ. ఎన్టీఆర్‌కు ట్యాగ్ చేస్తూ స్పందన

నకిలీ సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచన

2 లో..



రాజ్‌భవన్ ముట్టడికి యత్నం

మహేష్ కుమార్ గౌడ్ అరెస్టు

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలింపు

ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ నిరసన

కేంద్ర ప్రభుత్వంపై టీపీసీసీ చీఫ్ విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 8 :

ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో లోక్ భవన్ ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన పోలీసులు, మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

మిగతా 2 లో..



సింగరేణి కార్మిక సింహగర్జనకు బీఆర్ఎస్ పిలుపు

- ఈ నెల 14న గోదావరిఖనిలో భారీ బహిరంగ సభ
- కార్మిక సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని హరీశ్‌రావు
- కార్మిక హక్కుల పరిరక్షణే లక్ష్యమని వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 8 :

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మిక హక్కుల పరిరక్షణ లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14న గోదావరిఖనిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. "సింగరేణి కార్మిక సింహగర్జన" పేరుతో నిర్వహించనున్న ఈ సభ సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని ప్రధాన కార్యాలయ మైదానంలో జరగనుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అధ్యక్షతన ఈ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ ఉపనేత తన్నీరు హరీశ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో సభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సంస్థ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలు సభలో ప్రధానంగా చర్చకు

మిగతా 2 లో..

భద్రాద్రి న్యూస్
www.bhadradrinews.com
తెలుగు దినపత్రిక
Follow : @bhadradrinews
శుక్రవారం
9 । అక్టోబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

కాలువకు నీరు వదిలిన రైతులపై కేసులు

(మొదటి పేజీ తరువాయి)

పారుదల శాఖ డిప్యూటీ ఇంజినీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై స్వాతి వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత కారణంగా తమ పంటలు ఎండిపోతున్నాయని రైతులు కొంతకాలంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. పంటలను కాపాడేందుకు నీరు విడుదల చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఆశించిన స్పందన రాలేదని రైతులు వాపోయారు. దీంతో ఆందోళన చెందిన రైతులు గత నెల సెప్టెంబర్ 19న నేరుగా జూరాల ప్రాజెక్టు వద్దకు చేరుకుని కాలువకు నీరు విడుదల చేసినట్లు సమాచారం.

రైతులు ప్రాజెక్టు గేట్లను ఎత్తి కాలువల ద్వారా తమ పొలాలకు నీటిని మళ్లించుకున్నారని అధికారులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో జరిగిన ఈ ఘటనపై సాగునీటి పారుదల శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొంటూ డిప్యూటీ ఇంజినీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సంబంధిత రైతులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా సాగునీటి విడుదల కోసం ప్రాంతీయ రైతులు, ప్రజాప్రతినిధులు కూడా ఉద్యమబాట పట్టారు. జూరాల ప్రాజెక్టు నుంచి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21న జమ్మిచేడు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ నిరసన కార్యక్రమానికి సంబంధించి బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. చట్టవిరుద్ధంగా ధర్నా నిర్వహించడం, ప్రజా రవాణాకు అంతరాయం కలిగించడం వంటి ఆరోపణలపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో రైతుల సమస్య మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. పంటలను కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలకు కేసులు నమోదు చేయడం పట్ల రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రాజెక్టు నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థకు ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించలేమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతుండగా, నమోదైన కేసులపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

సింగరేణి కార్మిక సింహగర్జనకు బీఆర్ఎస్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

రానున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకమని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది. కార్మికుల ఐక్యతను చాటిచెప్పే వేదికగా ఈ సభ నిలవాలని ఆకాంక్షించింది. సింగరేణి ప్రాంత ప్రజల సమస్యలు, కార్మికుల సంక్షేమ అంశాలపై పార్టీ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించనుంది తెలిపింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, రవిచంద్ర, ఎమ్మెల్యే కోవలక్ష్మి, బాల్క సుమన్, పుట్ట మధు, పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ప్రయోజనాల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో కార్మికుల సమస్యలు, సంస్థ భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై ఈ సభలో సమగ్ర చర్చ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కార్మికుల హక్కులు, సంస్థ అభివృద్ధి విషయంలో తమ వైఖరిని ప్రజలకు వివరించేందుకు ఈ సభను వేదికగా ఉపయోగించనున్నట్లు వెల్లడించాయి. సింగరేణి కార్మికుల ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టం చేసింది.

రాజ్‌భవన్ ముట్టడికి యత్నం





(మొదటి పేజీ తరువాయి)

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే విధంగా చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాల నుంచి కోట్ల సంఖ్యలో ఓట్లు తొలగించబడ్డాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తోందని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల ఓటు హక్కులను పరిరక్షించడం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సంస్థలు పూర్తిస్థాయిలో స్వతంత్రంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత అత్యంత అవసరమని అన్నారు. ఓటర్ల జాబితాల విషయంలో వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం నేపథ్యంలో లోక్ భవన్, రాజ్‌భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాజ్‌భవన్ వైపు వెళ్లకుండా అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు చేపట్టారు. మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిరసన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాల అంశంపై కాంగ్రెస్ పార్టీ తన ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని పార్టీ నాయకులు వెల్లడించారు.

13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?

(మొదటి పేజీ తరువాయి)

దానిపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.భారత స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి మహనీయులు తమ జీవితాలను అంకితం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమాన ఓటు హక్కు కల్పించారని అన్నారు. పేద, ధనిక, గ్రామీణ, పట్టణ, కుల, మత భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించడం వల్లే ప్రజాస్వామ్యం బలపడిందని చెప్పారు. ప్రజలే తమకు నచ్చిన ప్రభుత్వాలను ఎన్నుకునే హక్కు పొందారని, ఆ హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని పేర్కొన్నారు.దేశంలో జనాభా నిరంతరం పెరుగుతున్నప్పటికీ ఓటర్ల సంఖ్య తగ్గినట్లు కనిపించడం అనేక ప్రశ్నలకు దారితీస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 2019లో అది 91 కోట్లకు, 2024లో 97 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం 13 కోట్ల ఓట్లు తగ్గిపోయాయనే పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రశ్నించారు. జనాభా 140 కోట్లకు చేరుకున్న సమయంలో ఓటర్ల సంఖ్య తగ్గిపోవడం వెనుక కారణాలు ఏమిటో దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలను మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో విభజిస్తూ రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ సమాన హక్కులు ఉండాలని, ఓటు హక్కు విషయంలో వివక్షకు తావులే కూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కుల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో బలహీన వర్గాల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి హక్కులను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను కేవలం రాజకీయ కార్యక్రమాలుగా చూడరాదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కుపై అనుమానాలు తలెత్తినప్పుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని చెప్పారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగించి ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటు విలువైనదని, ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగించబడకూడదని అన్నారు. దేశ ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో వెనక్కి తగ్గబోమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

డీప్‌ఫేక్ చిత్రంపై సజ్జనార్ ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 8

: తన ఫొటోను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడంపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఓ చిత్రంలో తన ఫొటోను అనుమతి లేకుండా ఉపయోగించడమే కాకుండా, వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నేరుగా సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్లడం చర్చనీయాంశంగా మారింది. 'చుట్టమల్లే' పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు పేర్కొంటూ సామాజిక మాధ్యమ వేదికలో ఒక పోస్ట్ ప్రచారంలోకి వచ్చింది. ఆ పోస్టుకు జత చేసిన చిత్రంలో ముసుగు ధరించిన వ్యక్తి, కొందరు పోలీసులు, అభిమానులతో పాటు సజ్జనార్ ఉన్నట్లు చూపించారు. కొద్ది సేపట్లోనే ఆ చిత్రం విస్తృతంగా వ్యాపించడంతో పలువురు దానిని నిజమని భావించారు. అయితే ఆ చిత్రం పూర్తిగా నకిలీదేనని, కృత్రిమ మేధస్సు సాయంతో రూపొందించిన డీప్‌ఫేక్ చిత్రమని సజ్జనార్ స్పష్టం చేశారు. తనకు ఆ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని, సామాజిక మాధ్యమాల్లో కనిపించే ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మరాదని ప్రజలకు సూచించారు. వాస్తవాలు నిర్ధారించుకోకుండా సందేశాలను పంపడం, పంచుకోవడం వల్ల తప్పుడు సమాచారం మరింత వేగంగా వ్యాపిస్తుందని హెచ్చరించారు. ఈ తప్పుడు చిత్రాన్ని కొందరు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ప్రచారం చేసినట్లు గుర్తించిన సజ్జనార్, ఈ అంశాన్ని గమనించాలని కోరుతూ జూనియర్ ఎన్టీఆర్ అధికారిక ఖాతాను ట్యాగ్ చేశారు. అభిమానుల పేరుతో ఇలాంటి చర్యలు జరగడం సమంజసం కాదని, వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ చిత్రాలు, తప్పుడు ప్రచారాలపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తున్న సమయంలో తానే ఇలాంటి ప్రచారానికి గురికావడం ఆందోళన కలిగించే విషయమని సజ్జనార్ అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధస్సు సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో గందరగోళం సృష్టించే అవకాశం ఉందన్నారు. డీప్‌ఫేక్ చిత్రాలు, నకిలీ వీడియోలు, తప్పుడు సమాచార ప్రచారంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం కనిపిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో సమాచారాన్ని ధృవీకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి బండారం బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతూ ఫొటోలు దిగుతుండటంతో మిలిటరీ అధికారుల దృష్టికి వచ్చాడు. అతడి ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు వెంటనే విచారణ చేపట్టగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మిలిటరీ అధికారులు యువకుడిని నిలదీసి గుర్తింపు వివరాలు, అధికారిక పత్రాలను పరిశీలించారు. అయితే అతడు చెప్పిన వివరాలు అనుమానాస్పదంగా ఉండటంతో మరింత లోతుగా విచారించారు. ఈ క్రమంలో అతడు భారత వైమానిక దళానికి చెందిన అధికారి కాదని, నకిలీగా ఆ హోదాను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని బేగంపేట్ పోలీసులకు అప్పగించారు. భద్రతాపరంగా అత్యంత కీలకమైన ప్రాంతంలో ఈ ఘటన జరగడం అధికారులను అప్రమత్తం చేసింది.

పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో నిందితుడిని నితీష్ కుమార్ పాల్‌గా గుర్తించారు. ప్రస్తుతం నేరెడ్‌మెట్ ప్రాంతంలో నివసిస్తున్న అతడు బీహార్‌కు చెందిన వ్యక్తిగా సమాచారం. ఎయిర్‌ఫోర్స్ అధికారిగా నటిస్తూ కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తాను వైమానిక దళంలో విధులు నిర్వహిస్తున్న అధికారినని చూపిస్తూ ప్రత్యేక ఖాతాలను నిర్వహిస్తున్నట్లు తెలిసింది. దర్యాప్తులో భాగంగా అతడి సామాజిక మాధ్యమాల ఖాతాలను పరిశీలించగా అనేక ఫొటోలు, వీడియోలు లభించినట్లు సమాచారం. అధికారిక దుస్తులు ధరించి తీసుకున్న చిత్రాలను ఉపయోగిస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా యువతులను ఆకర్షించేందుకు ఎయిర్‌ఫోర్స్ అధికారిగా తనను తాను పరిచయం చేసుకున్నాడా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది. అతడి చర్యల వల్ల ఎవరైనా మోసపోయారా అనే అంశాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.సైనిక హోదాలను దుర్వినియోగం చేయడం, భద్రతా ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరించడం వంటి అంశాలను అధికారులు అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నారు. నిందితుడి వద్ద లభించిన వస్తువులు, మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాల వివరాలను స్వాధీనం చేసుకుని విశ్లేషిస్తున్నారు. అతడికి మరెవరైనా సహకరించారా, ఇలాంటి చర్యలకు గతంలో కూడా పాల్పడ్డాడా అనే విషయాలపై దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుడిపై కేసు నమోదు చేసిన బేగంపేట్ పోలీసులు పలు కోణాల్లో విచారణ చేపట్టారు. సైనిక దళాలకు చెందిన హోదాలను తప్పుడు విధంగా వినియోగించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఘటనతో భద్రతా సంస్థలు మరింత అప్రమత్తమయ్యాయి.



- **సర్వోత్తమరెడ్డి గెలుపు ఖాయమని పొంగులేటి వ్యాఖ్య**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై మంత్రి ధీమా

హైదరాబాద్, అక్టోబర్ 8

: నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమరెడ్డి ఘన విజయం సాధిస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్వోత్తమరెడ్డికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సన్నాహకాలు, పట్టభద్రులతో మమేకం కావాల్సిన అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దిగిన సర్వోత్తమరెడ్డికి ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు, ఉద్యోగ వర్గాలు, యువతతో ఆయనకు ఉన్న అనుబంధం ఎన్నికల్లో కలిసొస్తుందని పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేసే సామర్థ్యం సర్వోత్తమరెడ్డికి ఉందని అభిప్రాయపడ్డారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పరిధిలోని పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన స్థితిలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. పట్టభద్రుల ఆశయాలు, ఉద్యోగ అవకాశాలు, విద్యా రంగ అభివృద్ధి వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని వివరించారు. శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలను బలంగా వినిపించగల నాయకత్వం అవసరమని మంత్రి అన్నారు. ఉన్నత విద్య, ఉపాధి, యువత భవిష్యత్తు, ఉద్యోగ నియామకాలు వంటి అంశాలపై నిరంతరం పోరాడే వ్యక్తిగా సర్వోత్తమరెడ్డికి మంచి గుర్తింపు ఉందని తెలిపారు. పట్టభద్రుల ఓట్లతో ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్న సర్వోత్తమరెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పట్టభద్రుల సమన్వయంతో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి పట్టభద్రుడిని వ్యక్తిగతంగా కలుస్తూ వారి సమస్యలు తెలుసుకోవాలని చెప్పారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రజల్లో పెరుగుతున్న మద్దతు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు.

మానసిక అనారోగ్యాన్ని అధిగమించాలి

- 10న వరల్డ్ మెంటల్ హెల్త్ డే

- ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మీ తాళ్లూరి





ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (భద్రాద్రిన్యూస్):- మానసిక అనారోగ్యాన్ని అధిగమించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంకోసం కృషి చేస్తున్నట్లు ప్రముఖ సైకాలిజస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్ లక్ష్మీ తాళ్లూరి పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 10న శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం లోని జెడ్పీ సమావేశం మందిరంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీ తాళ్లూరి మాట్లాడుతూ వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా వంద పోస్టర్లతో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని, దీనిని మమత ఆసుపత్రికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, డాక్టర్ ఎస్.మంజుల ప్రారంభించనున్నారని తెలిపారు. ఇంకా కార్యక్రమానికి సూపరిండెంటెండ్ ఆఫ్ పోలీస్ రీజనల్ ఇంటిల్‌జెన్స్ ఆఫీసర్, ఖమ్మం రీజియన్ శ్రీరామోజు రమేష్, ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ సతీష్ బాబు, జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఏ.శ్రీధర్, ప్రముఖ సైకాలజిస్ట్, సన్‌షైన్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్ టి.సృజన్ కుమార్, పిజి కాలేజీ ప్రిన్సిపాల్, సైకాలజీ యోగాథెరఫి డాక్టర్ టి.గోపి, సైకాలజిస్ట్ ఏ.నాగరాజు, ఎన్‌సిఎస్‌సి కో ఆర్డినేటర్, ఏపిఏఐ ఖమ్మం ప్రెసిడెంట్ ఇ.వెంకటేశ్వర్లు హాజరు కానున్నట్లు తెలిపారు. సమాజంలో ఎన్నో అమానుష, అసాంఘిక సంఘటనలు జరగడానికి కారణం మానసికంగా ఆరోగ్యంగా లేకపోవడవ్ఫున్నన్నారు. విలువలతో కూడిన వ్యక్తులతో కలిసి పని చేయడం వల్ల చాలా విషయాలు నేర్చుకోవచ్చనన్నారు. విద్యార్థి దశ నుండే వారి మెదళ్లలో చదువుతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించడం చాలా అవసరమన్నారు. ఎన్నో రకైమెన మానసిక ఒత్తిళ్లు ఉదాహరణకు స్ట్రెస్, కోపం, ఎన్నో రకాల ఫోబియాలను అధిగమించడం ఈ కార్యకమం ముఖ్య ఉద్దేశమన్నారు. దీన్ని విజయువంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమ కోఆర్డినేటర్ దాసరోజు శ్రీనివాస్, డాక్టర్ పవన్, డాక్టర్ రచన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పై లాఠీచార్జ్.. ప్రజాస్వామ్యం పై దాడి



కూసుమంచి మన వెలుగు ప్రతినిధి : కూసుమంచి మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు బోడ వీరు నాయక్ 'ఓటు చోరీ' ఆరోపణలపై కేంద్రం సమాధానం చెప్పాలని, సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండ్ తో **INDIA** కూటమి ఢిల్లీలో నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పై పోలీసుల లాఠీచార్జ్ తీవ్రంగా ఖండనీయం.. - ప్రజల ఓట్లతో పార్లమెంట్ కు పంపిన ఎంపీపై లాఠీ ఎత్తడం అంటే.. ఆయనను ఎన్నుకున్న లక్షలాదిమంది ప్రజల గొంతుపై లాఠీ ఎత్తడమే!

- ఎన్నికలపై ప్రశ్నలు తలెత్తితే కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి.. లాఠీనే మీ జవాబా? - ఇది ప్రజాస్వామ్యమా? ప్రశ్నించే ప్రజాప్రతినిధిపై లాఠీచార్జ్ చేయడమేనా ప్రజాస్వామ్య పరిరక్షణ? - లాఠీ దెబ్బలు రఘురాం రెడ్డి గారి స్వరాన్ని ఆపలేవు. ప్రజల ఓటు హక్కు కోసం ఆయన గొంతు మరింత బలంగా వినిపిస్తూనే ఉంటుంది! ప్రశ్నను లాఠీతో అణచలేరు.. ప్రజాస్వామ్య గళాన్ని బలప్రయోగంతో ఆపలేరు!

టీబీ రహిత ఖమ్మం లక్ష్యంగా 'జోష్' అభియాన్

- 110 'టీబీ ముక్త్ పంచాయతీలకు ' ఘన సత్కారం

- లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు.. ఉచితంగా నిర్ధారణ, చికిత్స: డా. నివేదిత



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8(భద్రాద్రిన్యూస్):-దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా చేపట్టిన 'జోష్' టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లోని ఐడీఓసీ ప్రగతి సమావేశ మందిరంలో ఘనంగా ప్రారంభించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డా. నివేదిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. వేణు మాధవ్‌రావు, ఎన్‌సీసీ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. నివేదిత మాట్లాడుతూ జిల్లాలో టీబీ నిర్మూలనకు వైద్యారోగ్య శాఖ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించి 'టీబీ ముక్త్ పంచాయతీ' హోదా సాధించిన 110 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య బృందాలను ఘనంగా సత్కరించి అభినందించారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతీలో నొప్పి, కఫంలో రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీబీనాట్, ట్రూనాట్ వంటి అధునాతన పరీక్షలతో టీబీని నిర్ధారించడంతో పాటు మందులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న ప్రతి టీబీ రోగికి పోషకాహారం అందించేందుకు 'నిక్షయ్ పోషణ్ యోజన' కింద ప్రభుత్వం ప్రతి నెలా నేరుగా బ్యాంకు ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేస్తోందన్నారు. దాతలు 'నిక్షయ్ మిత్ర'లుగా మారి రోగులకు పోషకాహార కిట్లను అందించి సహకరించాలని పిలుపునిచ్చారు. టీబీ అనుమానితులను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రతి రోగి పూర్తి స్థాయిలో చికిత్స పొందేలా జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. టీబీపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడంలో ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' యువ వాలంటీర్లు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో అధికారులు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు కలిసి క్షయ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. టీబీ లక్షణాలు కనిపిస్తే దాచకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ పూర్తిగా నయమవుతుందని డా. నివేదిత స్పష్టం చేశారు. 'టీబీ రహిత ఖమ్మం' సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఈ మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు, ఎంపీడీఓలు, ఎన్‌సీసీ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి కుటుంబానికి యస్.బి.ఐ.టి. ఆర్థిక చేయూత



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (భద్రాద్రిన్యూస్):- యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన పొనుగంటి శ్రీకాంత్ ఆకస్మిక మృతి పట్ల వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా రూ॥ 2 లక్షలు కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఏఐ అండ్ ఎం.ఎల్) విద్యార్థి అయిన పి. శ్రీకాంత్ గత సంవత్సరం నవంబర్‌లో రోడ్ యాక్సిడెంట్‌కు గురై మృతి చెందడం తమను తీవ్రంగా కలిచి వేసిందని, తల్లి దండ్రులకు ఆర్థిక స్వాలంభన నిమిత్తం తమ కళాశాల తరుపున ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తద్వార మృతుడి కుటుంబానికి తమ కళాశాల భరోసాను అందించగలదని కృష్ణ ఆశించారు. గత మూడు సంవత్సరాలుగా తమ కళాశాలలోని విద్యార్థుల ఒంటరి తల్లి లేదా తండ్రి, విద్యార్థుల ఆకస్మిక మృతి వంటి కారణాల వలన కుటుంబం అస్తవ్యస్తం కాకుండ కళాశాల తరుపున ఆదుకునే సదుద్దేశంతో 2లక్షల రూపాయలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఖమ్మం జిల్లా వరద బీభత్సంలో నాయకన్‌గూడెంకు చెందిన విద్యార్థి తల్లి దండ్రులను కోల్పోడం, తండ్రిని కోల్పోయిన విద్యార్థి వంటి పరిస్థితులలో ఇటువంటి సహాయాన్ని గతంలో అందించినట్లు కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య గుర్తుచేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్దంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి పొనుగంటి శ్రీనుకు గురువారం కళాశాలలో 2లక్షల రూపాయల చెక్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

"ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ మోసాలకు చెక్ !"

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8(భద్రాద్రిన్యూస్):- "ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమాలలో భాగంగా భారత ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ మాసంలో నిర్వహిస్తున్న "పాజ్ ఫర్ సేఫ్టీ -- థింక్ - వెరిఫై..." అనే నినాదంతో రూపొందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా అనేక మోసాలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, సోషల్ మీడియా లింక్‌లను తొందరపడి నమ్మవద్దని సూచించారు. **OTP, PIN, CVV,** పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. ఏదైనా అనుమానాస్పద లింక్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా 'ఝుబంవ -- **Think -- Verifyμ**'("ఆగండి -- ఆలోచించండి -- ధృవీకరించండి... సైబర్ మోసాలకు చెక్ పెట్టండి)సూత్రాన్ని పాటించాలని సూచించారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, రుణాలు, బహుమతులు, డిజిటల్ అరెస్టులు, ఖ్జ అప్‌డేట్ తదితర పేర్లతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. "తొందరపాటు నిర్ణయం సైబర్ మోసానికి దారితీయవచ్చు.. ఒక్కసారి ఆగి ఆలోచించి, ధృవీకరించిన తర్వాతే స్పందించండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు,మార్కెట్లు,అపార్ట్‌మెంట్, సంఘాలు, రవాణా కేంద్రాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ ఫణిందర్, సిబ్బంది పాల్గొన్నారు.

మాటేటి వేణుగోపాల్‌కు పితృవియోగం

- ఫోన్‌లో పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (భద్రాద్రిన్యూస్) : మాటేటి వేణుగోపాల్ తండ్రి రామారావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్‌లో మాటేటి వేణుగోపాల్‌తో మాట్లాడి పరామర్శించారు. రామారావు మృతిపట్ల నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

ఇల్లందు వాసవి క్లబ్‌లకు అవార్డుల పంట

- రీజియన్ బెస్ట్ ఔట్బాండింగ్ ప్రెసిడెంట్‌గా కటకం అలేఖ్య

- బెస్ట్ క్లబ్, బెస్ట్ ప్రెసిడెంట్ సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు





సుజాతనగర్ అక్టోబర్ 8 (భద్రాద్రిన్యూస్) :వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ **V-106A** రీజియన్-**III** ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ **Vn. KCGF** దూపకుంట్ల అనిల్ కుమార్ అధ్యక్షతన ప్రాంతీయ సదస్సు గురువారం సుజాతనగర్‌లో ఘనంగా నిర్వహించారు. రీజియన్ పరిధిలోని ఆరు క్లబ్‌ల ్రూలు, జోన్ చైర్మన్‌లు, ×జుజ, ×్రాజ అధికారులు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మంగమ్మ--ప్రకాశం స్మారక సేవా పురస్కారాల కార్యక్రమంలో ఇల్లందు వాసవి క్లబ్, వనిత క్రౌన్ క్లబ్‌లు పలు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకున్నాయి.

కటకం అలేఖ్యకు బెస్ట్ ఔట్బాండింగ్ ప్రెసిడెంట్ అవార్డు: వనిత క్రౌన్ ఇల్లందు అధ్యక్షురాలు కటకం అలేఖ్య సేవా కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు రీజియన్ బెస్ట్ ఔట్బాండింగ్ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్నారు. వనిత క్రౌన్ ఇల్లందుకు సూపర్ బెస్ట్ క్లబ్, బెస్ట్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్, బెస్ట్ సెక్రటరీ, సూపర్ బెస్ట్ ట్రెజరర్ అవార్డులు కూడా లభించాయి.

బోనగిరి రవి కిరణ్‌కు సూపర్ బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డు: జోన్ పరిధిలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ క్లబ్‌లను సమర్థవంతంగా నడిపించినందుకు జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ సూపర్ బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డును అందుకున్నారు.

వాసవి క్లబ్ ఇల్లందుకు పలు పురస్కారాలు: వాసవి క్లబ్ ఇల్లందు బెస్ట్ ఔట్బాండింగ్ క్లబ్, సూపర్ బెస్ట్ ప్రెసిడెంట్, సూపర్ బెస్ట్ సెక్రటరీ, బెస్ట్ ట్రెజరర్ అవార్డులను కైవసం చేసుకుంది. అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి తీర్దాల నాగరాజు తదితరులు పురస్కారాలను అందుకున్నారు. సదస్సుకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ ఎఅ. ణఱుఎశీఅఎ ఝ్ఘతీ ఖజ+ఖీ దాచేపల్లి సీతారామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎఅ. ూఅశ్రీజవతీ ఝ్ఘతీ ఖజ+ఖీ కడవెండి విశ్వనాథ్ గుప్తా, రీజియన్ సెక్రటరీ దూపకుంట్ల లక్ష్మీ అలేఖ్య పరిశీలకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వాసవి క్లబ్, వనిత క్రౌన్, గ్రీన్ ఫీల్డ్ గుండాల క్లబ్ ప్రతినిధులతో పాటు డిస్ట్రిక్ట్, రీజియన్, జోన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇల్లందు క్లబ్‌లకు లభించిన అవార్డులు సభ్యుల సమిష్టి కృషికి, సేవా కార్యక్రమాలకు దక్కిన గుర్తింపని పలువురు అభినందించారు.

గోదావరిలో గల్లంతై.. ఆరేళ్ల హేమంత్ మృతి!

- ఆడుకోవడానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు..

- ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు..

- పూసూరులో విషాదఛాయలు





వాజేడు, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): గోదావరిలో గల్లంతైన ఆరేళ్ల బాలుడు మృతి చెందిన విషాద సంఘటన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పూసూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు, బంధువుల రోదనలు గ్రామంలో విషాదాన్ని నింపాయి. గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్--రజిత దంపతుల కుమారుడు కుమ్మరి హేమంత్ (6) గురువారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో మరో బాలుడితో కలిసి బహిర్భూమికి వెళ్లాడు. అనంతరం గోదావరి వైపు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడిపోయి గల్లంతైనట్లు సమాచారం. హేమంత్ ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అతనితో పాటు వెళ్లిన మరో బాలుడిని విచారించగా గోదావరిలో గల్లంతైన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామస్తులు వెంటనే గోదావరి వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కొంతసేపటి తర్వాత గాలింపు చర్యల్లో హేమంత్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి విచారణ చేపట్టారు.

ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులు

చిన్న వయసులోనే హేమంత్ మృతి చెందడంతో తల్లిదండ్రులు వెంకటేష్, రజిత తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయిన ఆ తల్లిదండ్రుల రోదనలు ప్రతి ఒక్కరినీ కలచివేశాయి. బంధువులు, గ్రామస్తులు కన్నీటిపర్యంతమవుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలుడి మృతితో పూసూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

భద్రాద్రి న్యూస్
www.bhadradrinews.com
Bhadradrinews Telugu Daily
తెలుగు దినపత్రిక

Follow :
@bhadradrinews

శుక్రవారం
9 । అక్టోబర్ । 2026

www.bhadradrinews.com
epaper.bhadradrinews.com

ఖమ్మం,
భద్రాద్రి కొత్తగూడెం

గజల్ శ్రీనివాస్‌కు అంతర్జాతీయ పురస్కారాల గౌరవం

- నాలుగు దశాబ్దాలుగా గజల్ గానంతో ఆకాశమంత గౌరవం.
- దేశ ,విదేశాలలో వేలాది గజల్ ప్రదర్శనలతో మంత్రముగ్ధుల్ని చేస్తున్న గజల్ శ్రీనివాస్.
- మూడుసార్లు గిన్నిస్ బుక్ రికార్డులతో తెలుగు భాషకు మధురమైన చిరునామా గజల్ శ్రీనివాస్.
- డాక్టరేట్లు, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో ఆదర్శంగా నిలిచిన గజల్ యోధుడు శ్రీనివాస్.
- మారిషస్ రాష్ట్రపతిచే అంతర్జాతీయ సంగీత శాంతి దూత అవార్డు అందుకున్న గజల్ మాంత్రికుడు శ్రీనివాస్.
- ఈనెల 14న గజల్ మాంత్రికుడి గజల్ గాన యాత్ర ఉత్సవము







వైరా , అక్టోబర్ 8, భద్రాద్రి న్యూస్ : అందరి హృదయాలు ఉప్పొంగేలా సంగీత, గజల్ గానామృతంతో సమాజంలో నూతన ఒరవడి అభిషేకించడానికి తెలుగు భాషకు పట్టాభిషేకం చేస్తున్న గజల్ మాంత్రికుడు గజల్ శ్రీనివాస్ దేశ విదేశాలలో తెలుగు భాషకు ఆకాశమంత గౌరవాన్ని అందిస్తున్నారు. జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత సి నారాయణరెడ్డి గజల్ మానస పుత్రుడు గజల్ శ్రీనివాస్ ఈనెల 14వ తేదీన గుంటూరు లోని భారతీయ విద్యా భవన్ లో

50 ఏళ్ల సంగీత, 40 ఏళ్ళ గజల్ గాన యాత్ర మహోత్సవాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. దేశ విదేశాలలో తెలుగు భాష ఖ్యాతిని దశ దిశలా చాటి చెబుతూ తన గజల్ గానంతో సమాజ మార్పులో నిత్యం మమేకం అవుతున్నారు. 1986 నుండి తెలుగులో గజళ్లు విశ్వ వేదికలపై ఆలపిస్తూ గజల్ గాన ప్రక్రియకు నూతన ఒరవడిని తీసుకొని వచ్చారు. గజల్ శ్రీనివాస్ కేవలం కంజీరాను సహవాయిద్యం గా చేసుకుని తానే లయాత్మకంగా వాయిస్తూ, భావ స్ఫూర్తి తో వ్యాఖ్యానం చేస్తూ తెలుగు గజల్ గానం చేయడం ఒక సంచలనమైంది. ఆయన విశిష్ట గాన ప్రక్రియకు , ప్రదర్శనలకు కోట్ల మంది ప్రజలు, అభిమానులు జేజేలు పలుకుతున్నారు. తెలుగు వారి ప్రతి గడపలో ఆయన గానం మారు మ్రోగుతోంది. తెలుగు గజల్ గానం లో మానవ సంబంధాలకు, మానవీయ విలువలకు పట్టం కడతారు. తాత్వికత, దేశభక్తి, సామాజిక అంశాలు, మన కుటుంబం, మన ఊరి మట్టి వాసనను ఆయన గుర్తు చేస్తారు. ఆయన గజల్ గానం శ్రోతల ఆత్మయానం లా అనుభూతి కలుగుతుంది . ఆయన కొన్ని వందల గజళ్ళను వ్రాసి , స్వర పరచి గానం చేసిన గజల్ వాగ్గేయ కారుడు. కన్నడ భాషలో కూడా గజల్ గానాన్ని పరిచయం చేసిన గాయకుడు డాక్టర్. శ్రీనివాస్.. హిందీ , ఉర్దూ భాషలలో కూడా కొన్ని వందల గజళ్ళను గానం చేస్తున్న గాయకుడు .

తన గజల్ గాన పటిమను అనేక సేవా, ధార్మిక, విశ్వ శాంతి కార్యక్రమాలకు అంకితం చేసిన గాయకుడు గజల్ శ్రీనివాస్.. అనాథ శరణాలయాల, వృద్ధ ఆశ్రమాల నిర్మాణాలకు ఆర్థికంగా అండగా నిల్చిన వ్యక్తిత్వం ఆయనది.

నల్గొండ ఫ్లోరోసిస్ గ్రామాలలో, శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం కిడ్నీ సంబంధిత వ్యాధులున్న గ్రామాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మంచి త్రాగు నీరును అందిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం డా.గజల్ శ్రీనివాస్ ది .

ప్రకృతి వైపరీత్యాలు సంభ వించినపుడు బాధితుల సంక్షేమం కోసం నిధులు సేకరించి బాధితులకు అందించిన సేవా మూర్తి. మన భారత జాతి గౌరవాలైన మోగల్లు గ్రామంలోని స్వాతంత్య్ర సమర యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్వగృహ జీర్ణోద్ధరణ, నెల్లూరు జిల్లాలోని మహాత్మ గాంధీ స్థాపించిన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ జీర్ణోద్ధరణ, చంబల్ లోయ ప్రాంతంలో సాంస్కృతిక, సాహితీ, క్రీడా వికాస కార్యక్రమాలు ఆయన జీవితంలో కొన్ని అపురూప మైనవి.

సేవ్ టెంపుల్స్ భారత్ వ్యవస్థాపకుడిగా :ఎన్నో పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ, కుంభాభిషేకాలు, గో రక్షణ, గోశాలల పరిరక్షణ, వేద పాఠశాలలకు తోడ్పాటు , జాతీయ స్థాయి ఆశ్రమ, మఠాల , పీఠాల, సాధు సమ్మేళనాలు, తిరుపతి , పేరూరు పురాతన వకుళ మాత దేవాలయ గిరి రక్షణ , సనాతన ధర్మ పరి రక్షణ , ఎన్నో దేవాలయాలకు తెలుగులో సుప్రభాతాల గాన,.ఆడియో రూప కల్పన, అంతర్జాతీయ లఘు చలన చిత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్న సనాతన ధర్మ ప్రచారకుడు డా.గజల్ శ్రీనివాస్.

గంగా హారతి లా మన జీవ నదులు గోదావరి, కృష్ణా లకు హారతి నిచ్చే సంప్రదాయానికి చరిత్రాత్మక శ్రీకారం చుట్టింది డా. గజల్ శ్రీనివాస్. చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా మంత్ర రాజ పీఠం

ఆధ్వర్యంలో తిరుమల సప్త గిరుల ప్రదక్షిణకు అంకురార్పణ చేసి గిరుల ప్రదక్షిణ గీతాన్ని గానం చేసి లోకార్పణం చేసిన భక్తుడు డా.గజల్ శ్రీనివాస్. గజల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి కొన్ని వేల మందికి గజల్ రచనా సదస్సులు నిర్వహించి గజల్ రచనలపై అవగాహన కలిగించారు. గ్రంథ ముద్రణలకు తోడ్పడి కవులకు ఆర్థిక సహాయం అందజేశారు. తొలి తెలుగు గజల్ వీడియోను రూపొందించారు. ప్రపంచ శాంతి కోసం అనేక గీతాలు వ్రాయడమే కాకుండా యుద్ధ పీడిత దేశాలలో శాంతి యాత్రలు చేశారు. 2005 డా.సందీప్ పాండే నేతృత్వంలో ఢిల్లీ నుండి పాకిస్తాన్ లోని ముల్తాన్ వరకు సాగిన 1538 కిలో మీటర్ల పాదయాత్ర లో పాల్గొని శాంతి యాత్ర ఆడియో ఆల్బమ్ ద్వారా భారత దేశ శాంతి కాంక్షను తెలియ జేశారు. 2006 లో లాహోర్ లో రెండు రోజుల శాంతి సదస్సులో పాల్గొని తదుపరి అణ్వాస్త్రాలకు వ్యతిరేకంగా లాహోర్ ప్రెస్ క్లబ్ వద్ద రెండు రోజులపాటు నిరాహార దీక్ష చేసిన ధీశాలి డా.గజల్ శ్రీనివాస్. తాలిబన్ లు సంచరించే నిత్యం బాంబుల హోరులలో ఉండే, ఆఫ్ఘనిస్తాన్ గడ్డపై అడుగు పెట్టి అడుగుగడున పర్యటించి తన గాన కార్యక్రమాల ద్వారా, ఆడియో ఆల్బమ్ల ద్వారాశాంతి ఉద్యమాలు నిర్వహిస్తూ. వస్తున్న ధైర్య శాలి డా.గజల్ శ్రీనివాస్ . ఇజ్రాయిల్ పార్లమెంట్ సెంట్రల్ హాల్లో హీబ్రూ , హిందీ భాషలలో ప్రపంచ శాంతి, అహింస , సత్యాగ్రహ సిద్ధాంతాలపై ప్రముఖుల సమక్షంలో

గానం చేసిన శాంతి కాముకుడు డా.గజల్ శ్రీనివాస్ . అనేక సామాజిక అంశాలపై డా గజల్ శ్రీనివాస్ గళ మెత్తారు. నీ బడి పిలుస్తోంది అన్న గీతాన్ని ఆయన ఆలపిస్తే వివిధ పాఠశాలలకు, విద్యాలయాలకు చెందిన పూర్వ విద్యార్థులు స్ఫూర్తి పొంది వారి బడులకు వారు బాసటగా నిలబడడం , కొన్నివందల బడుల రూపు రేఖలు మారి పోయాయి. ఇది డా గజల్ శ్రీనివాస్ గాన ప్రస్థానం లో ఒక మరపురాని ఘట్టం. పర్యావరణం , మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలు, స్వచ్ఛ భారత్, నో ప్లాస్టిక్, అవయవ దానం, స్వదేశీ జాగరణ ఇలా ఎన్నో అంశాలపై ఆయన అవగాహనా గీతాలు గానం చేసి విడుదల చేసారు. ఒకే సంవత్సరంలో సనాతన ధర్మం లో అపురూప మైన. కవిత్రయ విరచిత ఆంధ్ర మహా భారతం, పోతన భాగవతం, గేయ రామాయణం , సంపూర్ణ శ్రీమద్ భగవద్గీత లను గానం చేసిన కృషీ వలుడు డా.గజల్ శ్రీనివాస్ . ధర్మం గర్వించేలా శ్రీమద్ భగవద్గీత ను 108 ప్రపంచ భాషల్లో ధ్వని ముద్రణ దిశగా ముందుకు సాగుతున్న గాన తపస్వి డా.గజల్ శ్రీనివాస్ . ఆంధ్ర సారస్వత పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షుడు గా తెలుగు భాష కు విశేష మైన సేవ చేస్తూ మూడు ప్రపంచ తెలుగు మహా సభలు తెలుగు జాతి గర్వించేటట్టుగా నిర్వహించిన డా .గజల్ శ్రీనివాస్ నిజమైన తెలుగు సైనికుడు .ఎన్నో ప్రపంచ రికార్డులు సృష్టించిన గానం ఆయనది. 2008 లో ఒక సంగీత కచేరీలో వంద భాషల్లో గానం చేసి తొలి గిన్నీస్ ప్రపంచ రికార్డును, 2009 లో ది పాత్ ఆఫ్ మహాత్మా గాంధీ అన్న ఆడియో ఆల్బంలో 125 భాషల్లో 125 గీతాలను ధ్వని ముద్రణ చేసి రెండవ గిన్నీస్ ప్రపంచ రికార్డును, 2010 లో 24 గంటలలో 55 సంగీత కచేరీలు వివిధ వేదికలపై నిర్వహించి మూడవ గిన్నీస్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు., వరుసగా 2008, 2009, 2010 సంవత్సరాల్లో ప్రపంచ రికార్డులు సృష్టించి హ్యాట్రిక్ రికార్డు సాధించిన ఏకైక గాయకుడు డా.గజల్ శ్రీనివాస్ . తిరంగ యాత్ర, జలియన్ వాలా బాగ్ శతాబ్ది గీతం, హైఫా యుద్ధ శతాబ్ది గీతం, అల్లూరి సీతారామరాజు శతాబ్ది గీతం, ఆజాదీక అమృత మహోత్సవ గీతాలు, షహీద్ మేలా ఉత్సవ గీతాలు, నమో గంగ ప్రచార గీతం, అయోధ్య మందిర నిర్మాణ అవగాహనా గీతం, జై శ్రీరామ్ గీతాలు , యువ చైతన్య గీతాలు, జై తెలంగాణ గీతం, ఎన్నో భక్తి చాలీసాలు, వివిధ దేవుళ్ళపై తెలుగులో సుప్రభాతాలు ఇలా ఎన్నో అపురూప మైన గీతాలు ఆయన మధురమైన స్వరం నుండి వెలువడ్డాయి. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 2008 లో ఆయనకు గౌరవ డి. లిట్ (డాక్టర్ ఆఫ్ లెటర్స్) ప్రదానం చేసింది. ఆయనను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మక మైన హంస, కళా రత్న పురస్కారం తో 2012 లో సత్కరించింది.

ఆఫ్ఘనిస్తాన్ ఒలింపిక్ అసోసియేషన్ డా.గజల్ శ్రీనివాస్ ను ఆఫ్ఘనిస్తాన్ పీస్ మెడల్ తో సత్కరించింది.

ఆయనను ప్రతిష్టాత్మక లతా మంగేష్కర్ పురస్కారం, కబీర్ సూఫీ గాన పురస్కారం, సత్యాగ్రహ శాంతి దూత పురస్కారం, మంత్రాలయ రాఘవేంద్ర వైభవ కళా పురస్కారం ఇలా 500 పైగా అవార్డులు, పురస్కారాలు వరించాయి

మారిషస్ లో మారిషస్ దేశాధ్యక్షునిచే విశ్వ సంగీత శాంతి దూత పురస్కారం అందుకుని, ఆయన చేతుల మీదుగా శ్రీమద్ భగవద్గీత ఆంగ్ల ఆడియో విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది తెలుగు గజల్ ప్రేమికుల అభిమానం సొంతం చేసుకున్న గజల్ కేశిరాజు శ్రీనివాస్ తన తల్లిదండ్రులు రత్నావళి, నరసింహారావు స్ఫూర్తితో తన సతీమణి సురేఖ సంపూర్ణ సహకారంతో తన ఏకైక కుమార్తె సంస్కృతి నిర్వహణలో ఈనెల 14వ తేదీన గుంటూరులోని

భారతీయ విద్యా భవన్ లో

గజల్ శ్రీనివాస్ 50 ఏళ్ల సంగీతం, 40 ఏళ్ళ గజల్ గాన యాత్ర మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారు.

50 వసంతాల సంగీత ఉత్సవం, 40 వసంతాల తెలుగు గజల్ గాన వేడుకలు, 60 వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం కార్యక్రమాలను అక్టోబర్ 14, న గుంటూరులోని భారతీయ విద్యా భవన్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

డా. గజల్ శ్రీనివాస్ కుమార్తె, యువ తెలుగు గజల్ గాయని కుమారి సంస్కృతి కేశిరాజు ఈ మహోత్సవ నిర్వహణ బాధ్యతలను భుజాన వేసుకొని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.

ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా గజల్ గానం, గజల్ కవి సమ్మేళనం, గ్రంథావిష్కరణలు, డాక్యుమెంటరీ ఆవిష్కరణ, నృత్య రూపకాలు, సాహిత్య--సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

డా. సి. నారాయణ రెడ్డి దివ్యాశీస్సులతో, డా. దాశరథి స్మృతికి నివాళిగా తెలుగు గజల్ కవులు ప్రత్యేకంగా అరవై వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ మహోత్సవంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖ ఉర్దూ గజల్ కవులు కూడా పాల్గొననుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఉర్దూ గజల్ సంప్రదాయం, తెలుగు గజల్ సాహిత్య వికాసం ఒకే వేదికపై కలుసుకునే అరుదైన సాహిత్య సంగమంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకోనుంది.

అలాగే గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. గజల్ శ్రీనివాస్ నిర్వహించిన తెలుగు గజల్ రచనా శిబిరాలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని నిరంతరం తెలుగు గజల్ రచనలు కొనసాగిస్తున్న వందలాది మంది గజల్ కవులు కూడా ఈ వేదుకలకు హాజరుకానున్నారు. ప్రత్యేకంగా నిర్వహించే గజల్ కవి సమ్మేళనంలో ఈ కవులు తమ స్వీయ గజళ్లను వినిపించనున్నారు. ఒకే వేదికపై కొన్ని వందల మంది తెలుగు గజల్ రచయితలు, ఉర్దూ గజల్ కవులు, సాహితీవేత్తలు సమాగమం కావడం తెలుగు గజల్ చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా నిలవనుంది.

ఈ సందర్భంగా రచయిత తపస్వి పంతుల వెంకటేశ్వరరావు రచించిన, డా. గజల్ శ్రీనివాస్ జీవన విశేషాలను పద్యరూపంలో ఆవిష్కరించిన "గజల్ శ్రీనివాసం" పద్య శతకం ఆవిష్కరించనున్నారు.

అలాగే డా. ఎస్.ఆర్.ఎస్. కొల్లూరి రచించిన "డా. గజల్ శ్రీనివాస్ నానీలలో" గ్రంథాన్ని విడుదల చేయనున్నారు. డా. గజల్ శ్రీనివాస్ స్వయంగా రచించిన తెలుగు గజళ్ల సంపుటి "గజల్ నజరానా" కూడా అదే రోజు లోకార్పణ కానుంది.

డా. గజల్ శ్రీనివాస్ కళా, సాహిత్య, సామాజిక, శాంతి ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ కె. సతీష్ కుమార్ రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నారు.

డా. గజల్ శ్రీనివాస్ గానం చేసిన "గేయ రామాయణం"కు ప్రత్యేక నృత్య రూపకాన్ని ప్రదర్శించనున్నారు. అదేవిధంగా ఆయన స్వరపరచి, గానం చేసిన సనాతన ధర్మ భక్తి గీతాలకు కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

తెలుగు గజల్ కవి శ్రీ కోరుప్రోలు మాధవరావు రచించిన "మస్తానా" గజల్ సంపుటిని డా. గజల్ శ్రీనివాస్‌కు అంకితం చేయనున్నారు.

ఈ మహోత్సవంలో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా డా. గజల్ శ్రీనివాస్ కుమార్తె కుమారి సంస్కృతి కేశిరాజు తెలుగు గజల్ గాన విభావరి నిర్వహించనున్నారు. డా. గజల్ శ్రీనివాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ గాన కార్యక్రమం వేదుకలకు ప్రత్యేక శోభను చేకూర్చనుంది.

దాదాపు అర్ధశతాబ్దంగా సంగీత ప్రపంచంలో కొనసాగుతున్న డా. గజల్ శ్రీనివాస్ ప్రస్థానం కేవలం ఒక గాయకుడి ప్రయాణం మాత్రమే కాదు. గాయకుడిగా, గజల్ రచయితగా, స్వరకర్తగా, అహింసావాదిగా, సత్యాగ్రహవాదిగా, శాంతి సందేశకుడిగా, మానవతా విలువలకు ప్రతినిధిగా ఆయన నిర్మించుకున్న సమగ్ర వ్యక్తిత్వం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.



పినపాక మండలలో కరెంట్ కోతతో ఎండుతున్న వరి చేలు అన్నదాత గుండెల్లో గుబులు

- 15 రోజులు కరెంట్ ఇవ్వండి చాలు అంటూ ఏమ్మెల్యే పాయం ను వేడుకుంటున్న అన్నదాతలు
- పినపాక మండలంలో 8 గంటలకే పరిమితమైన త్రీ ఫేస్..
- చేతికొచ్చిన పంట చేజారిపోతుందని అన్నదాతలో ఆవేదన

పినపాక , అక్టోబర్ 08(భద్రాద్రి న్యూస్): వరికి అత్యంత కీలకమైన చిరు పొట్ట దశ ఈ 15 రోజులు వరికి ప్రాణం పోసి రైతుకు అన్నం పెట్టే రోజులు ఆరుగాలం కష్టించి, అప్పులు చేసి, మందుల ధరలు భరించి చేతికి అంది వచ్చిందనుకున్న పంట నేడు కళ్లముందే ఎండిపోతుంటే ఆ రైతన్న గుండె పగులుతుంది.

గింజ తాలు కాకుండా గట్టిపడాలంటే పొలంలో నీరు నిలవాలి. కానీ పినపాక రైతుకు ఆ నీరు అందడం లేదు. కారణం.. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం.ప్రభుత్వం పేరుకు 12 గంటల ఉచిత త్రీ ఫేస్ కరెంటు ఇస్తున్నట్లు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అమలవుతున్నది 8 గంటలే. అది కూడా లో వోల్టేజ్ తో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. భూగర్భంలో నీళ్లున్నా.. మోటార్లు తిప్పడానికి కరెంటు లేక రైతు నిస్సహాయంగా చూస్తున్నాడు. ప్రకృతి ఈ ఏడాది కరుణించి వర్షాలు ఇచ్చినా, కరెంట్ అధికారుల వైఫల్యంతో రైతు ఓడిపోయే పరిస్థితి వచ్చింది.ఈ ఏడాది పెట్టుబడి రెండింతలు అయింది. విత్తనం, ఎరువులు, పురుగు మందుల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇప్పుడు నీరు పెట్టలేక పంట ఎండిపోతే ఆ అప్పు తీర్చలేక బతుకు భారంగా మారుతుంది. అన్నదాత ఇంట్లో పస్తులే మిగులుతాయి.– పినపాక రైతాంగం ఒక్కటే కోరుతోంది..ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సార్.. మీరు రైతు బిడ్డ.. మా కష్టం మీకు తెలుసు. ఈ కష్టకాలంలో మమ్మల్ని ఆదుకోండి. మాకు శాశ్వతంగా వద్దు, ఈ చిరు పొట్ట దశ దాటే వరకు.. ఈ 15 రోజులు మాత్రం 18 గంటల కరెంటు వచ్చేలా అధికారులపై ఒత్తిడి తీసుకురండి. మీరు చొరవ తీసుకుంటేనే మా పంట నిలుస్తుంది, మా కుటుంబాలు నిలబడతాయి."అధికారులు వెంటనే స్పందించి, త్రీ ఫేస్ కరెంటును పూర్తి స్థాయిలో ఇవ్వకపోతే చేతికంది వచ్చిన వేల ఎకరాల వరి పంట నష్టపోవడం ఖాయం. ఇప్పటికైనా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జోక్యం చేసుకొని రైతు కన్నీళ్లు తుడవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.





నేల ఆరోగ్యమే... మన ఆరోగ్యం

: సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య

కోదాడ టౌన్, అక్టోబర్ 08(భద్రాద్రి న్యూస్):
మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల సాగులో జీవామృతం వాడితే భూసారం పెరుగుతుందని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య (గోపి) అన్నారు. కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సి జి ఆర్ (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్), వై ఈ ఎల్ పి (యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం) ఆధ్వర్యంలో విద్యార్థులకు "జీవామృతం" తయారీ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపయ్య మాట్లాడుతూ.. గత 60 ఏళ్లుగా రసాయనిక వ్యవసాయం వల్ల నేలలో సారం తగ్గిపోయిందని, భూమి మళ్లీ పునర్జీవం సాధించాలంటే తక్కువ ఖర్చుతో కూడిన జీవామృతం వాడాలన్నారు. 200 లీటర్ల నీరు, 5 లీటర్ల ఆవు మూత్రం, 3 కిలోల ఆవు పేడ, 2 కిలోల పాత బెల్లం, 2 కిలోల పప్పుల పిండి, పిడికెడు పుట్టమట్టిని డ్రమ్ములో కలిపి 3 రోజులు ఊరబెడితే జీవామృతం తయారవుతుందని వివరించారు. దీనిని నేలకు పారించడం లేదా పంటలపై పిచికారీ చేయడం ద్వారా మొక్కల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని, స్థలం లేని వారు కిచెన్ గార్డెన్ ద్వారా ఇంటి ఆవరణలోనే కూరగాయలు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఎం. చిన్నప్ప, వి. శ్రీనివాసరావు మరియు యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలో INDIA కూటమి నాయకుల అక్రమ అరెస్టు మోడీ నియంతృత్వానికి నిదర్శనం



చంద్రుగొండ(భద్రాద్రి న్యూస్): ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓటు చోరీకి వ్యతిరేకంగా ఈరోజు న్యూఢిల్లీలో **INDIA** కూటమి చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంపై బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ భోజ్యా నాయక్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహోన్నత కుటుంబం గాంధీ కుటుంబం. అలాంటి త్యాగాల కుటుంబం నుండి వచ్చిన జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం, లాక్కెళ్లడం మోడీ నియంతృత్వానికి, అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఇలాంటి నిరంకుశ చర్యలకు బీజేపీ ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి గారిని ఢిల్లీలో అక్రమంగా నిర్బంధించడం దారుణమన్నారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి గారిపై మహిళ అని కూడా చూడకుండా దౌర్జన్యంగా చేయి చేసుకోవడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు.అమిత్ షా గుండాలను ఉసిగొల్పి కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయించడం బీజేపీ భయానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల గొంతును అణచివేస్తోందని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని భోజ్యా నాయక్ విమర్శించారు. ఓటు హక్కు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న **INDIA** కూటమిని అరెస్టులతో ఆపలేరని స్పష్టం చేశారు. త్వరలోనే దేశ ప్రజలు మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే, కాంగ్రెస్ నాయకులపై దాడులకు తెగబడితే ఊరుకునేది లేదని, తెలంగాణ గడ్డపై నుండి బీజేపీకి గట్టి హెచ్చరిక చేస్తున్నామని మాలోత్ భోజ్యా నాయక్ పేర్కొన్నారు.

గుండాల ఆసుపత్రి సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారు ?

- DMHO, ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి ---

- నిరవధిక నిరాహార దీక్ష జూ×, ూ×ూఖీ ఆధ్వర్యంలో 2వ రోజు కొనసాగింపు ---సంఘీభావం తెలిపిన CPI(ML) మాస్ లైన్

గుండాల అక్టోబర్ 8



భద్రాద్రి న్యూస్ : గుండాల మండల ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించాలనే డిమాండ్‌తో **CPI, AISF** ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు **CPI(ML)** మాస్ లైన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాస్ లైన్ మండల కార్యదర్శి కోరం శాంతయ్య పివైఎల్ జిల్లా అధ్యక్షుడు పూనెం మంగయ్య మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవల విషయంలో ఇంతకాలం నిర్లక్ష్యం ఎందుకు కొనసాగుతోందని ఇవీనూను, నియోజకవర్గ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. గుండాల మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండేలా చేయాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. "ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం? సమస్యపై ప్రజలు ఆందోళనకు దిగిన తర్వాత కూడా స్పష్టమైన పరిష్కారం ఎందుకు చూపడం లేదు?" అని వారు ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్య సమస్యను తేలికగా తీసుకోవద్దని, గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించేలా ఇవీనూ మరియు ఎమ్మెల్యే తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజా ఉద్యమానికి తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో జూఅమీ మాస్ లైన్ ఇల్లెందు డివిజన్ పార్టీ కార్యదర్శి ఈసం శంకరన్న, ఊకే శ్రావణ్ తెల్లం రాజు, కోడూరి జగన్, సనప కుమార్ **TUCI** నాయకులు గడ్డ రమేష్, ఎస్.కె విమల్ తదితరులు ఉన్నారు.

రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన యువ వైద్యుడికి ఘన సన్మానం



భద్రాద్రి న్యూస్ । దమ్మపేట । అక్టోబర్ 8 : రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఇటీవల దమ్మపేటకు వచ్చిన ప్రముఖ సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు, మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎండీ వాహబ్, ముబీనా దంపతుల తనయుడు మొహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్‌ను ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని నల్లకుంటలోని ఓ పామాయిల్ క్షేత్రంలో సత్తుపల్లి న్యూరో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో యువ వైద్యుడు ఇస్మాయిల్ షరీఫ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ యువ వైద్యుడు ఇస్మాయిల్ షరీఫ్ ఉన్నత చదువుల్లో రాణించి పుట్టిన ఊరికి, కన్న తతల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎండీ వాహబ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా సత్తుపల్లి పట్టణంలో ఫిజీషియన్, న్యూరో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ చైతన్య రెడ్డి సేవలను గ్రామీణ వైద్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల గ్రామీణ వైద్యులు ఏకతాటిపై నిలిచి పరిమితికి మించి వైద్యం చేయకుండా, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ కార్యదర్శి పృథ్విరాజ్, ఉపాధ్యక్షులు చవ్వా గోపి, బొంత గోపి, సీనియర్ వైద్యులు ఎండీ ఫైజుద్దీన్, గోపి (మందలపల్లి), పరాంకుశం, తాండవ కృష్ణ, మట్టా సోములు, అన్నవరపు నాగేశ్వరరావు, మహాలక్ష్మి, షేక్ లాలు, గోపవరపు శేషగిరిరావు, పీఆర్వో తిరుపతిరావు తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో రావి-వేప చెట్లు పునఃస్థాపన మహోత్సవం..

- ముక్తవి ట్రస్ట్ కు అభినందనలు..



పాల్వంచ, అక్టోబర్ 08 (భద్రాద్రి న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, జగన్నాథపురం గ్రామం సమీపంలో వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు అనేక సంవత్సరాలుగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న పవిత్రమైన రావి-వేప చెట్లు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నేలకొరిగిన విషయం తెలిసిందే. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని, దాతలు ముక్తేవి గిరీష్-హర్షిణి దంపతుల సహకారంతో కడియం నుండి సుమారు 14 సంవత్సరాలు వయస్సు కలిగిన నూతన రావి-వేప చెట్లను పునఃస్థాపించి, పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని గురువారం శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతనంగా పునఃస్థాపించిన రావి-వేప చెట్లకు పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు, దాతలు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ, భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న పవిత్ర వృక్షాలను తిరిగి పునఃస్థాపించడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు శ్రీ ముక్తేవి గిరీష్-హర్షిణి దంపతులకు దేవస్థానం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి షాబీర్ పాషా , సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి , టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాగ సీతారాములు , రాష్ట్ర రైతు సంఘం నాయకులు కనగాల అనంత రాములు , డిజే వైఎం జిల్లా అధ్యక్షులు జే మోహన్ కృష్ణ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రీజనల్ అథారిటీ కన్వీనర్ బాదర్ల జోషి కుమార్ , దేవస్థానం మాజీ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు , జగన్నాథపురం గ్రామ సర్పంచ్ బానోతు అనిత , కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు శ్రీదేవి , మరియు కొత్తగూడెం జిల్లా కార్పొరేటర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌కు అంతర్జాతీయ పురస్కారాల గౌరవం

- నాలుగు దశాబ్దాలుగా గజల్ గానంతో ఆకాశమంత గౌరవం.
- దేశ ,విదేశాలలో వేలాది గజల్ ప్రదర్శనలతో మంత్రముగ్ధుల్ని చేస్తున్న గజల్ శ్రీనివాస్.
- మూడుసార్లు గిన్నిస్ బుక్ రికార్డులతో తెలుగు భాషకు మధురమైన చిరునామా గజల్ శ్రీనివాస్.
- డాక్టరేట్లు, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో ఆదర్శంగా నిలిచిన గజల్ యోధుడు శ్రీనివాస్.
- మారిషస్ రాష్ట్రపతిచే అంతర్జాతీయ సంగీత శాంతి దూత అవార్డు అందుకున్న గజల్ మాంత్రికుడు శ్రీనివాస్.
- ఈనెల 14న గజల్ మాంత్రికుడి గజల్ గాన యాత్ర ఉత్సవము







కోదాడ , అక్టోబర్ 8, (భద్రాద్రి న్యూస్):



అందరి హృదయాలు ఉప్పొంగేలా సంగీత, గజల్ గానామృతంతో సమాజంలో నూతన ఒరవడి అభిషేకించడానికి తెలుగు భాషకు పట్టాభిషేకం చేస్తున్న గజల్ మాంత్రికుడు గజల్ శ్రీనివాస్ దేశ విదేశాలలో తెలుగు భాషకు ఆకాశమంత గౌరవాన్ని అందిస్తున్నారు. జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత సి నారాయణరెడ్డి గజల్ మానస పుత్రుడు గజల్ శ్రీనివాస్ ఈనెల 14వ తేదీన గుంటూరు లోని భారతీయ విద్యా భవన్ లో

50 ఏళ్ల సంగీత, 40 ఏళ్ళ గజల్ గాన యాత్ర మహోత్సవాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. దేశ విదేశాలలో తెలుగు భాష ఖ్యాతిని దశ దిశలా చాటి చెబుతూ తన గజల్ గానంతో సమాజ మార్పులో నిత్యం మమేకం అవుతున్నారు. 1986 నుండి తెలుగులో గజళు విశ్వ వేదికలపై ఆలపిస్తూ గజల్ గాన ప్రక్రియకు నూతన ఒరవడిని తీసుకొని వచ్చారు. గజల్ శ్రీనివాస్ కేవలం కంజీరాను సహవాయిద్యం గా చేసుకుని తానే లయాత్మకంగా వాయిస్తూ, భావ స్ఫూర్తి తో వ్యాఖ్యానం చేస్తూ తెలుగు గజల్ గానం చేయడం ఒక సంచలనమైంది. ఆయన విశిష్ట గాన ప్రక్రియకు , ప్రదర్శనలకు కోట్ల మంది ప్రజలు, అభిమానులు జేజేలు పలుకుతున్నారు. తెలుగు వారి ప్రతి గడపలో ఆయన గానం మారు మ్రోగుతోంది. తెలుగు గజల్ గానం లో మానవ సంబంధాలకు, మానవీయ విలువలకు పట్టం కడతారు. తాత్వికత, దేశభక్తి, సామాజిక అంశాలు, మన కుటుంబం, మన ఊరి మట్టి వాసనను ఆయన గుర్తు చేస్తారు. ఆయన గజల్ గానం శ్రోతల ఆత్మయానం లా అనుభూతి కలుగుతుంది . ఆయన కొన్ని వందల గజళ్ళను వ్రాసి , స్వర పరచి గానం చేసిన గజల్ వాగ్గేయ కారుడు. కన్నడ భాషలో కూడా గజల్ గానాన్ని పరిచయం చేసిన గాయకుడు డాక్టర్. శ్రీనివాస్.. హిందీ , ఉర్దూ భాషలలో కూడా కొన్ని వందల గజళ్ళను గానం చేస్తున్న గాయకుడు .

తన గజల్ గాన పటిమను అనేక సేవా, ధార్మిక, విశ్వ శాంతి కార్యక్రమాలకు అంకితం చేసిన గాయకుడు గజల్ శ్రీనివాస్.. అనాథ శరణాలయాల, వృద్ధ ఆశ్రమాల నిర్మాణాలకు ఆర్థికంగా అండగా నిల్చిన వ్యక్తిత్వం ఆయనది.

నల్గొండ ఫ్లోరోసిస్ గ్రామాలలో, శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం కిడ్నీ సంబంధిత వ్యాధులున్న గ్రామాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మంచి త్రాగు నీరును అందిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం డా.గజల్ శ్రీనివాస్ ది .

ప్రకృతి వైపరీత్యాలు సంభ వించినపుడు బాధితుల సంక్షేమం కోసం నిధులు సేకరించి బాధితులకు అందించిన సేవా మూర్తి. మన భారత జాతి గౌరవాలైన మోగల్లు గ్రామంలోని స్వాతంత్య సమర యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్వగృహ జీర్ణోద్ధరణ, నెల్లూరు జిల్లాలోని మహాత్మ గాంధీ స్థాపించిన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ జీర్ణోద్ధరణ, చంబల్ లోయ ప్రాంతంలో సాంస్కృతిక, సాహితీ, క్రీడా వికాస కార్యక్రమాలు ఆయన జీవితంలో కొన్ని అపురూప మైనవి.

సేవ్ టెంపుల్స్ భారత్ వ్యవస్థాపకుడిగా : ఎన్నో పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ, కుంభాభిషేకాలు, గో రక్షణ, గోశాలల పరిరక్షణ, వేద పాఠశాలలకు తోడ్పాటు , జాతీయ స్థాయి ఆశ్రమ, మఠాల , పీఠాల, సాధు సమ్మేళనాలు, తిరుపతి , పేరూరు పురాతన వకుళ మాత దేవాలయ గిరి రక్షణ , సనాతన ధర్మ పరి రక్షణ , ఎన్నో దేవాలయాలకు తెలుగులో సుప్రభాతాల గాన,.ఆడియో రూప కల్పన, అంతర్జాతీయ లఘు చలన చిత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్న సనాతన ధర్మ ప్రచారకుడు డా.గజల్ శ్రీనివాస్.

గంగా హారతి లా మన జీవ నదులు గోదావరి, కృష్ణా లకు హారతి నిచ్చే సంప్రదాయానికి చరిత్రాత్మక శ్రీకారం చుట్టింది డా. గజల్ శ్రీనివాస్. చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా మంత్ర రాజ పీఠం

ఆధ్వర్యంలో తిరుమల సప్త గిరుల ప్రదక్షిణకు అంకురార్పణ చేసి గిరుల ప్రదక్షిణ గీతాన్ని గానం చేసి లోకార్పణం చేసిన భక్తుడు డా.గజల్ శ్రీనివాస్. గజల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి కొన్ని వేల మందికి గజల్ రచనా సదస్సులు నిర్వహించి గజల్ రచనలపై అవగాహన కలిగించారు. గ్రంథ ముద్రణలకు తోడ్పడి కవులకు ఆర్థిక సహాయం అందజేశారు. తొలి తెలుగు గజల్ వీడియోను రూపొందించారు. ప్రపంచ శాంతి కోసం అనేక గీతాలు వ్రాయడమే కాకుండా యుద్ధ పీడిత దేశాలలో శాంతి యాత్రలు చేశారు. 2005 డా.సందీప్ పాండే నేతృత్వంలో ఢిల్లీ నుండి పాకిస్తాన్ లోని ముల్తాన్ వరకు సాగిన 1538 కిలో మీటర్ల పాదయాత్ర లో పాల్గొని శాంతి యాత్ర ఆడియో ఆల్బమ్ ద్వారా భారత దేశ శాంతి కాంక్షను తెలియ జేశారు. 2006 లో లాహోర్ లో రెండు రోజుల శాంతి సదస్సులో పాల్గొని తదుపరి అణ్వాస్త్రాలకు వ్యతిరేకంగా లాహోర్ ప్రెస్ క్లబ్ వద్ద రెండు రోజులపాటు నిరాహార దీక్ష చేసిన ధీశాలి డా.గజల్ శ్రీనివాస్. తాలిబన్ లు సంచరించే నిత్యం బాంబుల హోరులలో ఉండే, ఆఫ్ఘనిస్తాన్ గడ్డపై అడుగు పెట్టి అడుగుగడున పర్యటించి తన గాన కార్యక్రమాల ద్వారా, ఆడియో ఆల్బమ్ల ద్వారాశాంతి ఉద్యమాలు నిర్వహిస్తూ. వస్తున్న ధైర్య శాలి డా.గజల్ శ్రీనివాస్ . ఇజ్రాయిల్ పార్లమెంట్ సెంట్రల్ హాల్లో హీబ్రూ , హిందీ భాషలలో ప్రపంచ శాంతి, అహింస , సత్యాగ్రహ సిద్ధాంతాలపై ప్రముఖుల సమక్షంలో

గానం చేసిన శాంతి కాముకుడు డా.గజల్ శ్రీనివాస్ . అనేక సామాజిక అంశాలపై డా గజల్ శ్రీనివాస్ గళ మెత్తారు. నీ బడి పిలుస్తోంది అన్న గీతాన్ని ఆయన ఆలపిస్తే వివిధ పాఠశాలలకు, విద్యాలయాలకు చెందిన పూర్వ విద్యార్థులు స్ఫూర్తి పొంది వారి బడులకు వారు బాసటగా నిలబడడం , కొన్నివందల బడుల రూపు రేఖలు మారి పోయాయి. ఇది డా గజల్ శ్రీనివాస్ గాన ప్రస్థానం లో ఒక మరపురాని ఘట్టం. పర్యావరణం , మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలు, స్వచ్ఛ భారత్, నో ప్లాస్టిక్, అవయవ దానం, స్వదేశీ జాగరణ ఇలా ఎన్నో అంశాలపై ఆయన అవగాహనా గీతాలు గానం చేసి విడుదల చేసారు. ఒకే సంవత్సరంలో సనాతన ధర్మం లో అపురూప మైన. కవిత్రయ విరచిత ఆంధ్ర మహా భారతం, పోతన భాగవతం, గేయ రామాయణం , సంపూర్ణ శ్రీమద్ భగవద్గీత లను గానం చేసిన కృషీ వలుడు డా.గజల్ శ్రీనివాస్ . ధర్మం గర్వించేలా శ్రీమద్ భగవద్గీత ను 108 ప్రపంచ భాషల్లో ధ్వని ముద్రణ దిశగా ముందుకు సాగుతున్న గాన తపస్వి డా.గజల్ శ్రీనివాస్ . ఆంధ్ర సారస్వత పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షుడు గా తెలుగు భాష కు విశేష మైన సేవ చేస్తూ మూడు ప్రపంచ తెలుగు మహా సభలు తెలుగు జాతి గర్వించేటట్టుగా నిర్వహించిన డా .గజల్ శ్రీనివాస్ నిజమైన తెలుగు సైనికుడు .ఎన్నో ప్రపంచ రికార్డులు సృష్టించిన గానం ఆయనది. 2008 లో ఒక సంగీత కచేరీలో వంద భాషల్లో గానం చేసి తొలి గిన్నీస్ ప్రపంచ రికార్డును, 2009 లో ది పాత్ ఆఫ్ మహాత్మా గాంధీ అన్న ఆడియో ఆల్బంలో 125 భాషల్లో 125 గీతాలను ధ్వని ముద్రణ చేసి రెండవ గిన్నీస్ ప్రపంచ రికార్డును, 2010 లో 24 గంటలలో 55 సంగీత కచేరీలు వివిధ వేదికలపై నిర్వహించి మూడవ గిన్నీస్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు., వరుసగా 2008, 2009, 2010 సంవత్సరాల్లో ప్రపంచ రికార్డులు సృష్టించి హ్యాట్రిక్ రికార్డు సాధించిన ఏకైక గాయకుడు డా.గజల్ శ్రీనివాస్ . తిరంగ యాత్ర, జలియన్ వాలా బాగ్ శతాబ్ది గీతం, హైఫా యుద్ధ శతాబ్ది గీతం, అల్లూరి సీతారామరాజు శతాబ్ది గీతం, ఆజాదీక అమృత మహోత్సవ గీతాలు, షహీద్ మేలా ఉత్సవ గీతాలు, నమో గంగ ప్రచార గీతం, అయోధ్య మందిర నిర్మాణ అవగాహనా గీతం, జై శ్రీరామ్ గీతాలు , యువ చైతన్య గీతాలు, జై తెలంగాణ గీతం, ఎన్నో భక్తి చాలీసాలు, వివిధ దేవుళ్ళపై తెలుగులో సుప్రభాతాలు ఇలా ఎన్నో అపురూప మైన గీతాలు ఆయన మధురమైన స్వరం నుండి వెలువడ్డాయి. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 2008 లో ఆయనకు గౌరవ డి. లిట్ (డాక్టర్ ఆఫ్ లెటర్స్) ప్రదానం చేసింది. ఆయనను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మక మైన హంస, కళా రత్న పురస్కారం తో 2012 లో సత్కరించింది.

ఆఫ్ఘనిస్తాన్ ఒలింపిక్ అసోసియేషన్ డా.గజల్ శ్రీనివాస్ ను ఆఫ్ఘనిస్తాన్ పీస్ మెడల్ తో సత్కరించింది.

ఆయనను ప్రతిష్టాత్మక లతా మంగేష్కర్ పురస్కారం, కబీర్ సూఫీ గాన పురస్కారం, సత్యాగ్రహ శాంతి దూత పురస్కారం, మంత్రాలయ రాఘవేంద్ర వైభవ కళా పురస్కారం ఇలా 500 పైగా అవార్డులు, పురస్కారాలు వరించాయి

మారిషస్ లో మారిషస్ దేశాద్యక్షునిచే విశ్వ సంగీత శాంతి దూత పురస్కారం అందుకుని, ఆయన చేతుల మీదుగా శ్రీమద్ భగవద్గీత ఆంగ్ల ఆడియో విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది తెలుగు గజల్ ప్రేమికుల అభిమానం సొంతం చేసుకున్న గజల్ కేశిరాజు శ్రీనివాస్ తన తల్లిదండ్రులు రత్నావళి, నరసింహారావు స్ఫూర్తితో తన సతీమణి సురేఖ సంపూర్ణ సహకారంతో తన ఏకైక కుమార్తె సంస్కృతి నిర్వహణలో ఈనెల 14వ తేదీన గుంటూరులోని భారతీయ విద్యా భవన్ లో

గజల్ శ్రీనివాస్ 50 ఏళ్ల సంగీతం, 40 ఏళ్ళ గజల్ గాన యాత్ర మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారు.

50 వసంతాల సంగీత ఉత్సవం, 40 వసంతాల తెలుగు గజల్ గాన వేడుకలు, 60 వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం కార్యక్రమాలను అక్టోబర్ 14, న గుంటూరులోని భారతీయ విద్యా భవన్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

డా. గజల్ శ్రీనివాస్ కుమార్తె, యువ తెలుగు గజల్ గాయని కుమారి సంస్కృతి కేశిరాజు ఈ మహోత్సవ నిర్వహణ బాధ్యతలను భుజాన వేసుకొని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.

ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా గజల్ గానం, గజల్ కవి సమ్మేళనం, గ్రంథావిష్కరణలు, డాక్యుమెంటరీ ఆవిష్కరణ, నృత్య రూపకాలు, సాహిత్య--సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

డా. సి. నారాయణ రెడ్డి దివ్యాశీస్సులతో, డా. దాశరథి స్మృతికి నివాళిగా తెలుగు గజల్ కవులు ప్రత్యేకంగా అరవై వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ మహోత్సవంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖ ఉర్దూ గజల్ కవులు కూడా పాల్గొననుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఉర్దూ గజల్ సంప్రదాయం, తెలుగు గజల్ సాహిత్య వికాసం ఒకే వేదికపై కలుసుకునే అరుదైన సాహిత్య సంగమంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకోనుంది.

అలాగే గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. గజల్ శ్రీనివాస్ నిర్వహించిన తెలుగు గజల్ రచనా శిబిరాలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని నిరంతరం తెలుగు గజల్ రచనలు కొనసాగిస్తున్న వందలాది మంది గజల్ కవులు కూడా ఈ వేడుకలకు హాజరుకానున్నారు. ప్రత్యేకంగా నిర్వహించే గజల్ కవి సమ్మేళనంలో ఈ కవులు తమ స్వీయ గజళ్లను వినిపించనున్నారు. ఒకే వేదికపై కొన్ని వందల మంది తెలుగు గజల్ రచయితలు, ఉర్దూ గజల్ కవులు, సాహితీవేత్తలు సమాగమం కావడం తెలుగు గజల్ చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా నిలవనుంది.

ఈ సందర్భంగా రచయిత తపస్వి పంతుల వెంకటేశ్వరరావు రచించిన, డా. గజల్ శ్రీనివాస్ జీవన విశేషాలను పద్యరూపంలో ఆవిష్కరించిన "గజల్ శ్రీనివాసం" పద్య శతకం ఆవిష్కరించనున్నారు.

అలాగే డా. ఎస్.ఆర్.ఎస్. కొల్లూరి రచించిన "డా. గజల్ శ్రీనివాస్ నానీలలో" గ్రంథాన్ని విడుదల చేయనున్నారు. డా. గజల్ శ్రీనివాస్ స్వయంగా రచించిన తెలుగు గజళ్ల సంపుటి "గజల్ నజరానా" కూడా అదే రోజు లోకార్పణ కానుంది.

డా. గజల్ శ్రీనివాస్ కళా, సాహిత్య, సామాజిక, శాంతి ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ కె. సతీష్ కుమార్ రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నారు.

డా. గజల్ శ్రీనివాస్ గానం చేసిన "గేయ రామాయణం"కు ప్రత్యేక నృత్య రూపకాన్ని ప్రదర్శించనున్నారు. అదేవిధంగా ఆయన స్వరపరచి, గానం చేసిన సనాతన ధర్మ భక్తి గీతాలకు కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

తెలుగు గజల్ కవి శ్రీ కోరుప్రోలు మాధవరావు రచించిన "మస్తానా" గజల్ సంపుటిని డా. గజల్ శ్రీనివాస్‌కు అంకితం చేయనున్నారు.

ఈ మహోత్సవంలో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా డా. గజల్ శ్రీనివాస్ కుమార్తె కుమారి సంస్కృతి కేశిరాజు తెలుగు గజల్ గాన విభావరి నిర్వహించనున్నారు. డా. గజల్ శ్రీనివాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ గాన కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చనుంది. దాదాపు అర్ధశతాబ్దంగా సంగీత ప్రపంచంలో కొనసాగుతున్న డా. గజల్ శ్రీనివాస్ ప్రస్థానం కేవలం ఒక గాయకుడి ప్రయాణం మాత్రమే కాదు. గాయకుడిగా, గజల్ రచయితగా, స్వరకర్తగా, అహింసావాదిగా, సత్యాగ్రహవాదిగా, శాంతి సందేశకుడిగా, మానవతా విలువలకు ప్రతినిధిగా ఆయన నిర్మించుకున్న సమగ్ర వ్యక్తిత్వం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.



భద్రాద్రి న్యూస్
www.bhadradrinews.com
Bhadradrinews Telugu Daily
తెలుగు దినపత్రిక
Follow :
@bhadradrinews
శుక్రవారం
9 । అక్టోబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

ప్రశ్నిస్తే లాఠీలేనా? బీజేపీ తీరుపై గుడిపూడి తిరుమలరావు ఆగ్రహం

– ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డిపై పోలీసుల చర్యను ఖండించిన కాంగ్రెస్ నాయకుడు

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు): ఓటర్ల జాబితా సవరణ, ఓటు హక్కు పరిరక్షణ అంశాలపై ఢిల్లీలో కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిపై పోలీసుల చర్యను కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులపై పోలీసు చర్యలకు దిగడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ఎస్ఐఆర్ అంశంపై ప్రతిపక్ష నేతలు, ఎంపీలు నిరసనలు కొనసాగిస్తున్న నేపథ్యంలో పలువురు నేతలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయి. గురువారం కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ సహించదన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలకు ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఓటు హక్కు వంటి కీలక ప్రజాస్వామ్య అంశాలపై నిరసన తెలిపే హక్కును గౌరవించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం, బీజేపీ ఖండిస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై పారదర్శకంగా వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని గుడిపూడి తిరుమలరావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటాన్ని కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ చేపడుతున్న పోరాటానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ మరింతగా ఉద్యమిస్తుందని గుడిపూడి తిరుమలరావు అన్నారు.



నకిలీ బంగారం గుట్టు రట్టు?

– ఉసిరికాయలపల్లిలో తక్కువ ధరకే బంగారం అంటూ మోసానికి యత్నం.. అప్రమత్తతతో తప్పిన ముప్పు

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు): తక్కువ ధరకే అసలు బంగారం ఇస్తామంటూ నమ్మించి నకిలీ బంగారాన్ని విక్రయించేందుకు ప్రయత్నించిన ఘటన సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో కలకలం రేపింది. ఓ మహిళ నకిలీ బంగారంతో మోసానికి పాల్పడేందుకు ప్రయత్నించిందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే సదరు బంగారాన్ని ముందుగానే పరీక్షించడంతో వ్యవహారం బయటపడినట్లు సమాచారం. స్థానికుల సమాచారం ప్రకారం.. ఉసిరికాయలపల్లికి చెందిన ఓ మహిళ తన వద్ద అత్యవసరంగా విక్రయించాల్సిన అసలు బంగారం ఉందని, మార్కెట్ ధర కంటే తక్కువకే ఇస్తానంటూ ఓ వ్యక్తిని నమ్మించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఆమె మాటలు నమ్మిన వ్యక్తి బంగారం కొనుగోలుకు సిద్ధమైనప్పటికీ, వ్యవహారంపై అనుమానం రావడంతో ముందుగా బంగారాన్ని పరీక్షించినట్లు సమాచారం. పరీక్షలో అది అసలు బంగారం కాదని, నకిలీదిగా తేలడంతో కొనుగోలుదారు అప్రమత్తమయ్యాడు. దీంతో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారకముందే వ్యవహారం నిలిచిపోయినట్లు తెలుస్తోంది. విషయం బయటకు రావడంతో గ్రామంలో నకిలీ బంగారం వ్యవహారంపై చర్చ మొదలైంది.

ఎంతమందిని టార్గెట్ చేశారు?

ఈ వ్యవహారం వెనుక మరెవరైనా ఉన్నారా? గతంలోనూ ఇదే తరహాలో ఎవరైనా మోసపోయారా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. నకిలీ బంగారం విక్రయాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిగితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. తక్కువ ధరకు బంగారం వస్తుందనే ఆశతో ఎవరూ తొందరపడి డబ్బులు చెల్లించవద్దని స్థానికులు సూచిస్తున్నారు. బంగారం కొనుగోలు చేసే ముందు నిపుణులతో పరీక్ష చేయించుకోవడంతో పాటు, అనుమానాస్పద లావాదేవీలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు, అధికారికంగా



నిర్ధారించాల్సిన అంశాలు తెలియాల్సి ఉంది.

మిషన్ వాక్ వైద్య శిబిరానికి పువ్వాడ అజయ్‌కు ఆహ్వానం

– నవంబర్ 1న వైరాలో ప్రత్యేక వైద్య శిబిరం.. ఆహ్వాన పత్రం అందజేసిన డాక్టర్ రవి బాదావత్

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు): బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం, వికలాంగత్వం, నడక, కదలిక సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించేందుకు నవంబర్ 1న వైరాలో మిషన్ వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక వైద్య శిబిరానికి తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పువ్వాడ అజయ్‌కుమార్‌ను మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవి బాదావత్ ఆహ్వానించారు. ఈ మేరకు శిబిరానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని పువ్వాడ అజయ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి బాదావత్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సలహాలు, పునరావాస మార్గదర్శకత్వం అందించడంతో పాటు నడక, కదలిక సమస్యలపై నిపుణుల సూచనలు అందించడమే శిబిరం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వైద్య సహాయం అవసరమైన వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిషన్ వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను పువ్వాడ అజయ్‌కుమార్ అభినందించారు. వైద్య సహాయం అవసరమైన వారికి ఇలాంటి ప్రత్యేక శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు వల్లభనేని రామారావు, రోటరీ ట్రస్ట్ చైర్మన్ వాసుదేవ్, రోటరీ క్లబ్ కార్యదర్శి సాంబశివరావు, ప్రసాద్, షేర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 1న వైరాలో నిర్వహించనున్న మిషన్ వాక్ ప్రత్యేక వైద్య శిబిరానికి బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం, వికలాంగత్వం, నడక, కదలిక సమస్యలతో బాధపడుతున్న వారు



హాజరై అందుబాటులో ఉన్న వైద్య సేవలు, నిపుణుల సలహాలు పొందాలని నిర్వాహకులు కోరారు.

పోషణతోనే పసితనానికి పరిపూర్ణ ఆరోగ్యం

- సర్పంచ్ వీసం మోతి వీరస్వామి

- అనంతారంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం..

- గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేగులగూడెం సర్పంచ్ వీసం మోతి వీరస్వామి, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీసం మోతి వీరస్వామి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని తెలిపారు. వయసుకు అనుగుణంగా సమతుల ఆహారం అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామస్థాయిలో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలు, ఆరోగ్యకరమైన



కుటుంబాలతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, అంగన్వాడీ సూపర్‌వైజర్ దేవేంద్ర, అంగన్వాడీ టీచర్లు పాపమ్మ, ఈశ్వరి కుమారి, సీత, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్త రాంబాయి, పంచాయతీ వార్డు సభ్యులు, గర్భిణులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మండల అభివృద్ధికి వేగం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచనలతో పనులు ముందుకు.. సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోని

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు): వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో మండలంలో ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరే పనులకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావులేకుండా ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నామని టోని స్పష్టం చేశారు. ప్రజల సహకారం, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సింగరేణి మండలంలో అభివృద్ధి పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.



సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సోదరులు సహకరించాలి

కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సోదరులు సహకరించాలని సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం కోరారు.గురువారం మండల పరిధిలోని ముచ్చర్ల,జాస్తిపల్లి, కామేపల్లి పంచాయతీల్లో సీతారామ ప్రాజెక్టు భూ సేకరణ పై రైతులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 కోట్ల వ్యయంతో సీతారామ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని ఈ ప్రాజెక్టు ద్వారా మండలంలో 10 వేల ఎకరాల భూమిని సాగు చేయవచ్చని, ఇందుకోసం 100 ఎకరాల భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని రైతులందరూ సహకరించి ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు.రైతులకు ప్రభుత్వాన్ని ఇచ్చే ధర కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, రైతుల భూమిలో బావులు,చెట్లు ఉంటే వాటికి అదనంగా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు భూములు అందించేందుకు సహకరించి భూములను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ ఈ మోతీలాల్, మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ లు ముచ్చర్ల గ్రామ సర్పంచ్ లూసీ, కామేపల్లి గ్రామ సర్పంచ్ బుల్లి, జాసుపల్లి గ్రామ సర్పంచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ బాలస్వామినాథంకు 'బెస్ట్ పోలీస్' అవార్డు

భద్రాద్రి న్యూస్ । దమ్మపేట । అక్టోబర్ 8:



దమ్మపేట ఎస్ఐ డి. బాలస్వామినాథంకు విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావానికి గుర్తింపుగా 'బెస్ట్ పోలీస్ అవార్డు' లభించింది. ఆగస్టు 2026లో విధి నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచి, విధుల పట్ల అంకితభావంతో సేవలందించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు, ఐపీఎస్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నందుకు ఈ గుర్తింపు లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఎస్ఐ బాలస్వామినాథంకు పోలీస్ సిబ్బంది, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

కెప్టన్ బంజరాలో ముమ్మరంగా తాగునీటి పైప్‌లైన్ పునరుద్ధరణ పనులు

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ ప్రత్యేక చొరవ!



కామేపల్లి,అక్టోబర్ 8(భద్రాద్రిన్యూస్): మండల పరిధిలోని కెప్టన్ బంజరా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలను శాశ్వతంగా తీర్చేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది.గ్రామ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ నేతృత్వంలో గ్రామంలో దీర్ఘకాలంగా నిరుపయోగంగా మారి,తీవ్రంగా దెబ్బతిన్న పాత నీటి పైప్‌లైన్‌ను పూర్తిస్థాయిలో తొలగించి,వాటి స్థానంలో నూతన పైప్‌లైన్ వ్యవస్థను వేగవంతంగా ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో గ్రామస్తులకు ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా, మంచినీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు.ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ,సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడుతున్న సర్పంచ్ ఆరేం అచ్చమ్మ కార్యాచరణపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయతో పాటు పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

క్షయ రహిత గ్రామపంచాయతీగా అప్పాయిగూడెం

– అవార్డుతో సర్పంచ్ దండు ప్రవీణ్‌కు గౌరవం





కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు): క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా చేపట్టిన 'క్షయ రహిత భారత్' కార్యక్రమంలో సింగరేణి మండలంలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ క్షయ రహిత గ్రామపంచాయతీగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అప్పాయిగూడెం గ్రామపంచాయతీకి అవార్డు అందజేశారు. గ్రామంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలకు ప్రోత్సహించడం, ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం వంటి చర్యలతో ఈ గుర్తింపు లభించింది. అప్పాయిగూడెంతో పాటు సింగరేణి మండలంలోని గిద్దవారిగూడెం, గుంపెళ్లగూడెం, కోమట్లగూడెం, మంగళి తండా గ్రామపంచాయతీలకు కూడా క్షయ రహిత గ్రామపంచాయతీలుగా గుర్తింపు లభించింది. అప్పాయిగూడెం గ్రామపంచాయతీకి ఈ గుర్తింపు రావడం పట్ల సర్పంచ్ దండు ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో మరింత కృషి చేస్తామని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఓట్ల తొలగింపునకు ఎస్ఐఆర్ పేరుతో కుట్ర

వామపక్ష నేతలపై లాఠీచార్జి, అరెస్టులను ఖండించిన సీపీఐ(ఎం)

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు): ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో ఓట్ల తొలగింపునకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు ఆరోపించారు. గురువారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టిన వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు, యువతీ యువకులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, అరెస్టులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో తొలగించిన ఓట్లను పరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందన్న విమర్శలకు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా వ్యవహారంపై బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై లాఠీచార్జి, అరెస్టులకు పాల్పడటం సరికాదని, ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరారు.



ఓటు హక్కును కాపాడాలి.. రాజ్యాంగాన్ని రక్షించాలి

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.. తొలగించిన అర్హులైన ఓట్లను పునరుద్ధరించాలి సుడా చైర్మన్

- పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీ ర్యాలీ

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు):
ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును కాపాడాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని నినదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓట్ల తొలగింపుపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలగించబడిన అర్హులైన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేలా పారదర్శకత పెంచాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని నాయకులు పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణపై తమ అభ్యంతరాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేస్తూ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మంలోనూ ఈ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ప్రతిపక్ష ఎంపీలను నిరసన కార్యక్రమాల సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నాయకులు ఖండించారు. ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో సీపీఐ, సీపీఎం, ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్‌లైన్, జనసమితి అనుబంధ సంఘాల



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సింగరేణి మండలం పొలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ ర్యాలీలో పాల్గొని తన మద్దతు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు.

ఓట్ల తొలగింపుపై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం సరికాదు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు.



మునుగోడు:సెప్టెంబర్ 08 (భద్రాద్రి న్యూస్): ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కైన ఓటు పరిరక్షణ కోసం ప్రశ్నిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ గార్లను ఈ విధంగా అరెస్టులు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల అరెస్టును ఖండిస్తూ ఎఐసిసి పిలుపు మేరకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మునుగోడు మండల కేంద్రంలోని చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ పేరిట గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది అర్హులైన ఓట్లను అక్రమంగా తొలగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసినట్లేనన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకుండా, అధికార పక్ష కనుసన్నల్లో పనిచేస్తోందని విమర్శించారు. ఓట్ల చోరీకి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బూడిద లింగయ్య యాదవ్, చండూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి అస్వర్, కాంగ్రెస్ మండల నాయకులు జక్కుల శ్రీనివాస్, పంతంగి స్వామి, మందుల బీరప్ప, ఆరేళ్ల సైదులు, పాలకూరి మహేష్, ఆవుల శ్రీను, వివిధ గ్రామాల సర్పంచులు కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, దాసరి గోవర్ధన్, కదిరే లింగయ్య, వరికుప్పల భువనేశ్వరి విజయ్, కొంపెల్లి ఉపసర్పంచ్ వెదిరే విజయేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లి పూర్ణ యాదవ్, నాయకులు నన్నూరి సత్తిరెడ్డి, నక్క వెంకన్న, కట్ట రాజు, బోయ సతీష్, దర్శనం పవన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోవింద్రాల గ్రామపంచాయతీలో కోలాహలంగా పోషణ మాసం ముగింపు ఉత్సవాలు

- సీడీపీఓ ఉమా పిలుపు

కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో గత నెల రోజులుగా ఎంతో ఉత్సాహంగా, విరివిగా సాగిన 'పోషణ మాసం' ముగింపు కార్యక్రమం , గురువారం నాడు అత్యంత ఘనంగా, కన్నులపండువగా నిర్వహించబడింది. స్థానిక అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడీపీఓ ఉమా జ్యోతి ప్రజ్వలనం చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలందరూ తమ దైనందిన జీవితంలో పోషకాహార ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు.అధిక డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసే ఆహారం కంటే, మనకు అందుబాటులో తక్కువ ఖర్చుతో లభించే ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలలోనే అత్యధిక పోషక విలువలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు.నేటి యువత,







చిన్నారులు ఎక్కువగా జంక్ ఫుడ్‌కు అలవాటు పడుతున్నారని, దీనివల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు ఎదుగుతున్న చిన్నారులకు క్రమం తప్పకుండా సమతుల్య ఆహారం అందించినప్పుడే ఆరోగ్యకరమైన తరం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.నెల రోజుల పాటు అంగన్వాడీ సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజల్లో పోషకాహార అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించారని ఆమె అభినందించారు. అనంతరం గోవింద్రాల సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న అనేక రకాల పౌష్టికాహార పథకాలను ఆరోగ్య సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తల్లులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ, "మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే భావనను ప్రతి ఒక్కరూ గుండెల్లో నింపుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతీ కుటుంబం పోషకాహార ప్రాధాన్యతను గుర్తించి, కుపోషణ రహిత సమాజాన్ని నిర్మించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

సంప్రదాయబద్ధంగా అన్నప్రాసనలు, శ్రీమంతాలు:
వేడుకల్లో భాగంగా అంగన్వాడీ సిబ్బంది సంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆరు నెలలు పూర్తయిన చిన్నారులకు సీడీపీఓ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అన్నప్రాసన మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. అలాగే గర్భవతులకు ఒడిబియ్యం పోసి సంప్రదాయబద్ధంగా శ్రీమంతాల కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఆ తర్వాత, గ్రామాన్ని పోషకాహార లోపం లేని గ్రామంగా తీర్చిదిద్దడానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటిస్తామని హాజరైన వారందరితో 'పోషణ మాసం ప్రతిజ్ఞ' చేయించారు. ఈ వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి, ప్రవీణ్ సెక్టర్ సూపర్వైజర్ బి. వరలక్ష్మి, గోవింద్రాల సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీకి అరుదైన ఘనత

- టీబీ రహిత పంచాయతీగా గుండ్లోరిగూడెం

- టీబీ ముక్త పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య

- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



మునుగోడు సెప్టెంబర్ 08 (భద్రాద్రి న్యూస్): మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీ అరుదైన ఘనత సాధించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీబీ ముక్త్ పంచాయత్--2025 అవార్డుల ప్రధానోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండ్లోరిగూడెం గ్రామ సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య హాజరై జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా టీబీ రహిత పంచాయతీగా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.2025 సంవత్సరానికి గ్రామంలో క్షయవ్యాధి నియంత్రణ, గుర్తింపు, చికిత్స అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఈ గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజల సహకారం, ఆరోగ్యశాఖ సిబ్బంది కృషి, టీబీపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ఈ విజయానికి దోహదపడ్డాయన్నారు.టీబీ రహిత పంచాయతీగా గుర్తింపు పొందడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ గ్రామాన్ని టీబీ రహితంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.'టీబీ హరేగా.. దేశ్ జీతేగా' అనే నినాదంతో గ్రామాన్ని ఆరోగ్యవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

గ్రామ గౌరవానికి మచ్చ రానివ్వను..

- ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

- ప్రజల నమ్మకమే నా బలం..

- రైల్వే బాధితుల పక్షాన వాస్తవ పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ

కారేపల్లి, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్ రాములు):
గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామ గౌరవ పరిరక్షణే తన ప్రధాన బాధ్యత అని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. "నా గ్రామ ప్రజలపై, గ్రామంపై ఎలాంటి మచ్చ పడినా దానిని నా బాధ్యతగా భావిస్తాను. గ్రామానికి ప్రథమ పౌరుడిగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం, గ్రామ గౌరవాన్ని కాపాడటం నా ప్రథమ కర్తవ్యం. ప్రజా ప్రయోజనాల కోసం అవసరమైతే ఎంతటి స్థాయిలోనైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాను" అని సర్పంచ్ స్పష్టం చేశారు. రైల్వే బాధితులకు సంబంధించిన అంశాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సదానందం, ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ బాధితుల తరఫున అధికారులతో మాట్లాడి గ్రామంలో నెలకొన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో వివరించారు. రైల్వే బాధితులపై వచ్చిన ఫిర్యాదులు, కథనాల్లో పేర్కొన్న అంశాలకు గ్రామంలోని వాస్తవ పరిస్థితులకు భిన్నత ఉందని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల స్థానికత, గ్రామ పరిస్థితులపై వారికి ఉన్న అవగాహన తదితర అంశాలను కూడా అధికారులు సమగ్రంగా పరిశీలించాలని



కోరారు. ఎలాంటి అపోహలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యపై పారదర్శకంగా వ్యవహరిస్తూ, గ్రామ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కొండబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పింజర మడుగులో ముమ్మరంగా ఉచిత వైద్య శిబిరం

- ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితులకు చికిత్స, గర్భిణులకు ఆరోగ్య సూచనలు!



కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): పింజర మడుగు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ గ్రామ పంచాయతీ యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నాడు విస్తృత స్థాయిలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఆరోగ్య అవగాహన సదస్సును అత్యంత క్రమశిక్షణతో నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య బృందం గ్రామంలోని ప్రతి వీధిలోనూ పర్యటించి, జనాలు ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారి ఇళ్లకు నేరుగా వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించడమే కాకుండా, బాధితులకు అవసరమైన ఔషధాలను పంపిణీ చేసి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు సూచనలను సవివరంగా తెలియజేశారు. అదే విధంగా



గ్రామంలోని గర్భిణుల ఇళ్లను సందర్శించి వారి ముందస్తు ప్రసవ తనిఖీల వివరాలను ఆరోగ్య నమూనాలను సమగ్రంగా తనిఖీ చేసి,గర్భధారణ సమయంలో మాతా శిశు సంరక్షణ కోసం తీసుకోవాల్సిన సమతుల్య పోషకాహారం,క్రమం తప్పకుండా చేయించుకోవాల్సిన ఉచిత వైద్య పరీక్షలు సురక్షితమైన ప్రసవం కోసం విధిగా ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాల్సిన అవశ్యకతపై వారికి ప్రత్యేకంగా చైతన్యం పరిచారు. దీంతో పాటు పరిసరాల పరిశుభ్రత సప్తాహం నిల్వ నీటి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిల్వ నీటి నిర్మూలనా కార్యక్రమాలను విస్తృతంగా పర్యవేక్షించి, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం,దోమల సంతతి పెరగకుండా అరికట్టడం మురుగు నీటి కాలువల నిర్వహణపై గ్రామస్థులకు అవగాహన పెంపొందించగా; ఈ బృహత్తర ప్రజా ఆరోగ్య కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి. సామాజిక ఆరోగ్య సమన్వయకర్త వెంకట లక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకుడు నరేందర్ నాయక్, సహాయక ప్రసవ సహాయకురాలు మల్లేశ్వరి,ఆరోగ్య సహాయకుడు రాంబాబు,గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు మమత,దస్మా, చంద్రి.గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పోలీస్‌కు సీఎం మెడల్..

- చర్ల సీఐ రాజువర్మకు ఘన గౌరవం!

- ఏజెన్సీలో సేవకు సర్కారు సెల్యూట్.. ప్రజలతో మమేకమైన పోలీసింగ్‌కు గుర్తింపు.. ఎస్సైగా అడుగుపెట్టి.. సీఐగా ఎదిగి.. అదే ప్రాంతంలో సేవలతో ప్రత్యేక ముద్ర

చర్ల, అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్) : మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన చర్లలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక ముద్ర వేసిన చర్ల సీఐ రాజువర్మకు సీఎం మెడల్ దక్కింది. విధి నిర్వహణలో అంకితభావం, ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పురస్కారంతో సత్కరించింది. గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా సీఐ రాజువర్మ సీఎం మెడల్ అందుకున్నారు.

ఎస్సైగా అడుగుపెట్టి.. సీఐగా తిరిగి వచ్చి..
చర్ల మండలంలో ఎస్సైగా పనిచేసిన సమయంలోనే ప్రజలకు చేరువై, తనదైన పనితీరుతో గుర్తింపు పొందిన రాజువర్మ అనతికాలంలోనే సీఐగా పదోన్నతి పొంది తిరిగి ఇదే ప్రాంతంలో బాధ్యతలు చేపట్టారు. దీంతో చర్ల ప్రజలతో ఆయనకు ఏర్పడిన అనుబంధం మరింత బలపడింది. పోలీస్ అధికారిగా కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలను వినడం.. బాధితులకు భరోసా కల్పించడం.. గిరిజనులు, పేదలు, బడుగు, బలహీన వర్గాలకు పోలీస్ శాఖ అందుబాటులో ఉందనే నమ్మకాన్ని కల్పించడం ఆయన విధానంలో ప్రత్యేకతగా నిలిచింది.

పోలీస్ అంటే భయం కాదు.. భరోసా!
చర్ల వంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ రాజువర్మ ముందుకు సాగుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు సమస్యతో వచ్చే బాధితుల మాటలను ఓపికగా విని, చట్టపరమైన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు పోలీసులంటే భయం కాకుండా భరోసా కలిగేలా వ్యవహరించడం ఆయన పనితీరులో ప్రధానంగా కనిపిస్తోంది. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా చర్యలు కొనసాగిస్తున్నారు.

యువతపై ప్రత్యేక దృష్టి..
ఏజెన్సీ ప్రాంత యువత భవిష్యత్తుపైనా సీఐ రాజువర్మ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ విద్య, క్రీడలు, ఉపాధి అవకాశాల వైపు అడుగులు వేయాలని ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, చట్టాలపై అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక ముద్ర
సున్నితమైన ఏజెన్సీ ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడటం, నేరాలను నియంత్రించడం, ప్రజల భద్రతకు భరోసా కల్పించడం వంటి బాధ్యతలను రాజువర్మ సమర్థవంతంగా



నిర్వహిస్తున్నారు. క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణకు మానవీయతను జోడిస్తూ ప్రజలకు చేరువగా పనిచేస్తున్నారు.

సేవకు దక్కిన ప్రభుత్వ గుర్తింపు
ఎస్సైగా చర్లలో అడుగుపెట్టి.. ప్రజలకు చేరువై.. అదే ప్రాంతంలో సీఐగా బాధ్యతలు చేపట్టి.. విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసిన రాజువర్మకు సీఎం మెడల్ దక్కడం ఆయన సేవలకు లభించిన ప్రభుత్వ గుర్తింపుగా నిలిచింది. ప్రజలతో మమేకమై పనిచేసే పోలీసింగ్‌కు ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని, ప్రజల భద్రత కోసం మరింత అంకితభావంతో పనిచేసేందుకు ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు చేరువైన అధికారి.. సేవలో ముందున్న పోలీస్.. విధి నిర్వహణలో ప్రత్యేక ముద్ర.. ఈ సేవలకు దక్కిన గౌరవమే సీఎం మెడల్ అంటూ చర్లలో సీఐ రాజువర్మకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

మోటార్లకు నాణ్యమైన కెపాసిటర్లు వాడండి

– విద్యుత్ శాఖ డీఈ ఎన్. రామారావు రైతులకు పిలుపు





కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రిన్యూస్): మోటార్లకు సరైన సామర్థ్యం కలిగిన నాణ్యమైన కెపాసిటర్లను అమర్చుకోవడం వల్ల పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు వోల్టేజ్ సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని ఖమ్మం (టి) డివిజన్ డీఈ ఆపరేషన్ ఎన్. రామారావు తెలిపారు. కొత్తలింగాల సెక్షన్ పరిధిలోని బర్లగూడెం, గోవింద్రాల గ్రామాల్లో గురువారం వినియోగదారులకు కెపాసిటర్ల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొన్నెకల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ బండిపాడు ఫీడర్‌లో లైన్ కెపాసిటర్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ లోడ్ 96 యాంపియర్ల నుంచి 75 యాంపియర్లకు తగ్గిందన్నారు. వినియోగదారులు తప్పనిసరిగా కెపాసిటర్లను అమర్చుకుని విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎన్. శ్రీనివాసులు, సిబ్బంది కుమార్. సురేష్,మధు,భద్రు, గాంధీ తదితరులు పాల్గొన్నారు

టిబి రహిత గ్రామ పంచాయతీగా రుక్కి తండ

– అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ రమాదేవి



కామేపల్లి,అక్టోబర్ 8(భద్రాద్రి న్యూస్): టీవీ రహిత గ్రామ పంచాయతీగా మండలంలోని రుక్కితండా గ్రామపంచాయతీ ఎన్నికైనది. ఈ సందర్భంగా టీవీ ముక్తి భారత అభయాన్ జోష్ టీం లంచ్ ఈవెంట్లో పాల్గొన్న సర్పంచ్ ఈ అవార్డును జిల్లా టీబి నివారణ అధికారి డాక్టర్ నివేదిత డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణు చేతుల మీదుగా గురువారం సర్పంచ్ రమాదేవి ఈఅవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా టీబీ నివారణ అధికారి నివేదిత మాట్లాడుతూ టీబి రహిత దేశంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం టీవీ ముక్త్ భారత అభియాన్ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. 2030 కంటే ముందే దేశంలో టీబీని పూర్తిగా నియంత్రించాలని ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని తెలిపారు. గ్రామాల్లో టీబీ కేసులు పూర్తిగా తగ్గు ముఖం పట్టాయని ఎలాంటి లక్షణాలున్న తమ సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జి. రమాదేవి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచి అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండేటట్లు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు విద్య వైద్యం సకాలంలో అందించడానికి శాయ శక్తుల ప్రయత్నిస్తానని ఆమె పేర్కొన్నారు.

మహిళా రైతులు నారీమణులు ఇంటి పంటలను సాగు చేయాలి



కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్) : మహిళా రైతులు నారీమణులు ఇంటి పంటలను సాగు చేయాలని కామేపల్లి ఏ ఓ బి తారాదేవి అన్నారు. గురువారం కామేపల్లి రైతు వేదికలో ఆత్మా ఆధ్వర్యంలో మహిళా రైతులకు పంటల సాగుపై శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజ వ్యవసాయం చేసేందుకు రైతులు కషాయాల తయారీ చేయడంతో పాటు వినియోగించే పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇంటి తోట, భూసార పరిరక్షణ నిర్వహణ, ఎల్‌నినో పరిస్థితుల్లో రబీ పంటల సాగు, జీవామృతం తయారీపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ లు అరుణ జ్యోతి, నారాయణరావు, వెలుగు ఏపిఎం వెంకటరామారావు, సీసీ లు సరోజిని, చైతన్య, ఏ ఈ ఓ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి

– రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ





కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): సీతారామ ప్రాజెక్టు బ్రాంచి కెనాల్ భూ సేకరణలో భూములు కొలుపతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జాస్తిపల్లి లో జరిగిన భూ సేకరణ గ్రామ సభలో రైతుల పరిహారం పై దుగ్గి కృష్ణ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్లో ధరకు మూడు రెట్లు కలిపి భూమి పరిహారం అందించాలి అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం పరిహారం అందించడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.రైతులు కు భూమి తో ఉన్న బంధం శాశ్వతం గా రద్దు అవుతున్న నేపథ్యంలో పరిహారం పూర్తి స్థాయిలో అందించాలి అని అన్నారు.

వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



కామేపల్లి,అక్టోబర్ 8(భద్రాద్రి న్యూస్): కామేపల్లి మండల పరిధిలోని జస్తిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా హెచ్‌ఐవీ, సుఖవ్యాధులపై అవగాహన కార్యక్రమంతో పాటు గ్రామస్థులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ లక్ష్మి మాట్లాడుతూ.. హెచ్‌ఐవీ సాధారణంగా తాకడం,కలిసి ఉండడం,భోజనం చేయడం వంటి వాటి ద్వారా వ్యాపించదని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్‌ఐవీ సోకిన రక్తం మార్పిడి, కలుషితమైన సూదులు లేదా ఇంజెక్షన్లు ఉపయోగించడం, హెచ్‌ఐవీ సోకిన తల్లి నుంచి బిడ్డకు వ్యాధి సంక్రమించే అవకాశం ఉందని వివరించారు. హెచ్‌ఐవీ బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్‌టీ.మందులు వాడుతూ వైద్యుల సూచనలు పాటించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అందించే పథకాల ద్వారా అర్హులైన హెచ్‌ఐవీ బాధితులకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్‌ఐవీ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, ఏఎన్ఎం సోనీ,ఆశా కార్యకర్తలు నాగమణి,విజయ, గ్రామ సర్పంచ్ డి. నాగమణి, సూపర్‌వైజర్ లక్ష్మి, లింక్ వర్కర్ రమాదేవి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రులకు పంచలోహ విగ్రహం వితరణ



కామేపల్లి,అక్టోబర్ 8 (భద్రాద్రి న్యూస్): కామేపల్లి మండల కేంద్రం లోని శ్రీహరి హర గురు క్షేత్రంలో ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పంచలోహాలతో తయారు చేసిన ఉత్సవ విగ్రహాన్ని దాతలు వితరణగా అందజేశారు. ప్రతి ఏటా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాల్లో తాత్కాలిక విగ్రహాలను ఏర్పాటు చేసి, ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసేవారు.దీనికి బదులుగా శాశ్వతంగా వినియోగించే విధంగా సుమారు రూ.3 లక్షల విలువైన పంచలోహ విగ్రహాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి పంచలోహ విగ్రహాన్ని గ్రామ ప్రజలు అఖండ జ్యోతి వెలిగించి స్వాగతం పలుకుతూ ఘనంగా ఊరేగింపుగా శ్రీహరి హర గురు క్షేత్రానికి తీసుకువచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షుడు గొట్టుపర్తి శివాజీ,మహంకాళి రామ నర్సయ్య, దమ్మాలపాటి శివాజీ,బండి శ్రీనివాస్, కోటగిరి రాము. హనుమంతరావు, రఘు,రామకృష్ణ శాస్త్రి, నాగభూషణరావు, కేశగాని నాగయ్య, మనోజ్ కుమార్, రవికుమార్,నాగేష్, పూజల శివకృష్ణతో పాటు భక్త బృందం సభ్యులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి

- **వివేకానంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డేలో విద్యార్థులకు మేయర్ దిశానిర్దేశం**
- **తన గురువులను,పూర్వ విద్యార్థులను సత్కరించిన మేయర్.**



కరీంనగర్, అక్టోబర్ 8

:నగరంలోని రేకుర్తి రాజశ్రీ ఫంక్షన్ హాల్‌లో వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వివేకానంద డిగ్రీ కళాశాల 'ఫ్రెషర్స్ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. వివేకానంద డిగ్రీ కళాశాలలో చదువుకొని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులకు మేయర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం మేయర్ కొలగాని శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించింది.

ఒకప్పుడు ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్న మేయర్ కొలగాని శ్రీనివాస్.. తన విద్యార్థి జీవితంలో జ్ఞానాన్ని అందించిన గురువులను శాలువాలతో ఆత్మీయంగా సత్కరించారు. తన విద్యార్థి దశలోని అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకుని వారిలో ఉత్సాహాన్ని నింపారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి చదువుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని తెలిపారు. విద్యార్థి దశలోనే మంచి విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్, సెక్రటరీ, కరస్పాండెంట్ వి. ఆగం రావు, త్రీ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుమల్ గౌడ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రసాయనాలకు చెక్.. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 8

: జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్)లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంతో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన, సురక్షితమైన ఆహారాన్ని పండించవచ్చని అధికారులు వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్. కరుణాకర్ రైతులకు సహజ వనరులతో ఎరువులు, పురుగుమందుల తయారీ, వినియోగ విధానాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం వల్ల నేల సారాన్ని కాపాడటంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

అనంతరం వరి పొలంలో వర్మీకంపోస్ట్ వినియోగంపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, దాని తయారీ, వినియోగ విధానాలను వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించి రసాయన రహిత పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎంఎన్ఎఫ్ సమన్వయకర్త హరీష్, సర్పంచ్ ముక్కెర స్వరూప, రవి యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమాయత్తం



వనపర్తి,అక్టోబర్08 :

జాతీయ ఆరోగ్య కార్యక్రమం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఉద్యోగులు నిరవధిక సమ్మెకు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు జాతీయ ఆరోగ్య కార్యక్రమం సంయుక్త కార్యాచరణ కమిటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా కోఆర్డినేటర్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రమోహన్‌కు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ నెల 13వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు పట్టనున్నట్లు కమిటీ నాయకులు తెలిపారు. సుమారు 17 వేల మంది జాతీయ ఆరోగ్య కార్యక్రమం ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లో న్యాయం చేయాలని, వేతన సవరణ అమలు చేయాలని, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వేతన సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రతి సంవత్సరం రావాల్సిన వార్షిక వేతన పెంపుదలలు కోల్పోతున్న ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలకంగా సేవలందిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ విభాగం వైద్యులు, సంయుక్త కార్యాచరణ కమిటీ సమన్వయకర్త పరశురాముడు, ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది, వ్యాధి నిరోధక విభాగం సిబ్బంది, ఆరోగ్యకేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem -507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046